వార్తా పత్రికలు,
అధిక సంఖ్యలో పుస్తకముల ముద్రణ కోసం సంప్రదించండి.
9393949345.
విశాఖ సమాచారమ్ ప్రెస్
మల్టీకలర్ వెబ్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

వైజాగ్ మీడియా ట్రైనింగ్ సెంటర్
ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాలో రిపోర్టింగ్- డిటిపి- ప్రింటింగ్- వీడియో ఫిల్మింగ్- సబ్ ఎడిటింగ్- మార్కెటింగ్- అడ్వర్టైజింగ్‌లలో ఉచిత శిక్షణ కొరకు సంప్రదించండి.
9393949345

RNI No.52722/90 సంపుటి:33 సంచిక :91 విశాఖపట్నం, 14 జనవరి 2023 శనివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## పవన్ వ్యాఖ్యలపై విరుచుకుపడ్డ అమర్నాథ్



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పై పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలను మంత్రి అమర్నాథ్ తీవ్రంగా పరిగణించారు. జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజల గుండెల్లో ఖైదీగా ఉన్నారని అన్నారు. రాజకీయాల్లో పవన్ విలన్ అని.. జగన్మోహన్ రెడ్డి హీరో అని అమర్నాథ్ అన్నారు. శుక్రవారం స్థానిక సర్క్యూట్ హౌస్ లో మంత్రి అమర్నాథ్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పవన్ కళ్యాణ్ ఎన్ని పార్టీలతో పొత్తు పెట్టుకున్నా వైఎస్ ఆర్సీపీని ఎదుర్కొనే స్థాయి ఆయనకు లేదని అమర్నాథ్ చెప్పారు. 2024లో మళ్లీ జగన్మోహన్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని పరిపాలిస్తారని అని చెప్పారు. కాగా బిజెపితో పవన్ కళ్యాణ్ కి ఉన్న సంబంధం ఏమిటో స్పష్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

**బాబు హయాంలో ఏం చేశారని పవన్ ఎందుకు ప్రశ్నించలేదు?**

రాష్ట్రంలో పోర్టులు, ఫిషింగ్ హార్బర్ల అభివృద్ధిలో జగన్మోహన్ రెడ్డి ముందడుగు వేస్తున్నారని, చంద్రబాబు నాయుడు ఈ దిశగా ఎప్పుడైనా ఆలోచించారా? అని అమర్నాథ్ ప్రశ్నించారు. చంద్రబాబు నాయుడు ఐదు సంవత్సరాల పదవీకాలంలో రాష్ట్రంలో చేసిన పారిశ్రామిక అభివృద్ధి కన్నా, గడిచిన మూడున్నర సంవత్సరాలలో తమ ప్రభుత్వం అంతకుమించి అభివృద్ధి చేసిందని అమర్నాథ్ స్పష్టం చేశారు. 2014 నుంచి 2019 వరకు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రాష్ట్రానికి ఏ అభివృద్ధి చేశారని పవన్ కళ్యాణ్ ఎప్పుడైనా అడిగారా అని అమర్నాథ్ ప్రశ్నించారు. ఉద్దానంలో కిడ్నీ బాధితుల కోసం తమ ప్రభుత్వం చేపడుతున్న చర్యలను మీడియాకు చూపించడానికి తాను సిద్ధంగా ఉన్నానని అమర్నాథ్ చెప్పారు. విభజన సమయంలో కేంద్రం ఇచ్చిన హామీలు గురించి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, ఇప్పటికీ కేంద్రాన్ని ప్రశ్నిస్తూనే ఉన్నారని, ఇటీవల విశాఖలో జరిగిన ప్రధానమంత్రి సభలో పోలవరం, ప్రత్యేక హోదా, రైల్వే జోన్, స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ పరం కాకుండా చూడాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లక్షలాదిమంది సాక్షిగా ప్రధానిని కోరారని ఆయన చెప్పారు.

ఇదిలా ఉండగా తాను ఒక మహిళపై కేసు పెట్టానని పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలను అమర్నాథ్ తీవ్రంగా ఖండించారు. రాజకీయాలను పక్కదోవ పట్టించేందుకే పవన్ కళ్యాణ్ ఇటువంటి వ్యాఖ్యలు చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పవన్ కళ్యాణ్ సాఫ్ట్ గా మాట్లాడితే మేము కూడా సాఫ్టుగానే మాట్లాడుతామని, ఆయన హార్డ్ గా మాట్లాడితే

(మిగతా 2లో)

## ప్రపంచంలోనే అతి పెద్ద నదీ జల నౌక ఎమ్‌వి గంగా విలాస్: మోదీ



విజయవాడ, (పీఐబీ): ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రపంచం లోనే అతి పెద్దదైన నదీ జల యాత్ర ఎమ్ వి గంగా విలాస్ కు ఈ రోజు న వీడియో కాన్ఫరెన్స్ మాధ్యం ద్వారా ప్రారంభ సూచక పచ్చజెండా ను చూపెట్టారు. దీనితో పాటే వారాణసీ లో టెంట్ సిటీ ని కూడా ఆయన ప్రారంభించారు. ఇదే కార్యక్రమం లో భాగం గా, ఒక వేయి కోట్ల రూపాయల కు పైగా విలువైన అనేక ఇతర అంతర్ దేశీయ జలమార్గ పథకాల ను ఆయన ప్రారంభించడం తో పాటుగా కొన్ని పథకాల కు శంకుస్థాపన కూడా చేశారు. నదీ జలాలలో విహారానికి సంబంధించిన పర్యటన రంగానికి ఉత్తేజాన్ని అందించాలనే ప్రధాన మంత్రి ప్రయత్నానికి అనుగుణంగా ఈ యొక్క సర్వీసు మొదలవడం తో, నదీ జలయాత్ర లకు సంబంధించిన ఇంతవరకు వినియోగం లోకి రానటువంటి సంభావ్యత లు ఇక మీదట ఆచరణ రూపాన్ని దాల్చనున్నాయి. మరి ఇది భారతదేశం లో నదీ విహార ప్రధాన పర్యటన ల తాలూకు ఒక సరికొత్త యుగాన్ని ఆవిష్కరించనుంది.

ప్రధాన మంత్రి సభికుల ను ఉద్దేశించి ప్రసంగిస్తూ, భగవానుడు మహాదేవ్ ను స్తుతించారు. మంగళప్రదమైనటువంటి లోహ్ డీ పండుగ సందర్భం లో అందరికి అభినందనల ను తెలియ జేశారు. మన పండుగల లో దానాని కి, విశ్వాసాని కి, తపస్సు కు ప్రాముఖ్యాన్ని ఇవ్వడమైంది. అంతేకాకుండా, మన పర్వదినాల లో నదుల కు ఉన్నటువంటి పాత్ర ప్రముఖమైంది అని ప్రధాన మంత్రి అన్నారు. ఈ అంశం నదీ సంబంధి జలమార్గాల తో ముడిపడిన పథకాల ను మరింత కీలకమైనవి గా మార్చివేస్తోంది అని ఆయన చెప్పారు. కాశీ నుండి డిబ్రూగఢ్ వరకు అతి దీర్ఘమైన నదీ జలయాత్ర ను ఈ రోజు న ప్రారంభించుకోవడం జరుగుతున్నది. ఈ ఘట్టం భారతదేశం లోని ఉత్తర ప్రాంతాలలో గల అనేక పర్యటన స్థలాలను ప్రపంచ పర్యటక చిత్రపటం లో మరింత ఉన్నతమైన స్థానాని కి చేర్చనుంది అని ఆయన స్పష్టం చేశారు. ఈ రోజు న దేశ ప్రజల కు వారాణసీ లో, పశ్చిమ బంగాల్ లో, ఉత్తర్ ప్రదేశ్ లో, బిహార్ లో, అసమ్ లో అంకితం చేస్తున్న ఇతర ప్రాజెక్టులు ఒక వేయి కోట్ల రూపాయల విలువ కలిగినవి. ఇవి భారతదేశం లోని తూర్పు ప్రాంతాల లో పర్యటన కు మరియు ఉపాధి రంగాని కి అవకాశాల పరం గా దన్ను గా నిలవబోతున్నాయి అని ఆయన అన్నారు.

గంగానది కి భారతదేశం లో ప్రతి ఒక్క వ్యక్తి జీవనంలో ఉన్న కేంద్ర స్థానాన్ని గురించి ప్రధాన మంత్రి నొక్కి చెప్పారు. ఈ నది తీరాల చుట్టుపక్కల ప్రాంతాలు స్వాతంత్ర్యం అనంతర కాలం లో అభివృద్ధి కి వెనుకపట్టున నిలచిపోవడం శోచనీయం అని ఆయన అన్నారు. ఇలా జరిగినందువల్ల, ఆయా ప్రాంతాల లో నివసించే జనాభా పెద్ద ఎత్తున తరలి వెళ్ళిపోవడానికి ఈ పరిణామం దారి తీసింది అని ఆయన అన్నారు. దుర దృష్టకరమైన ఈ స్థితి ని పరిష్కరించడాని కి అనుసరిస్తున్నటువంటి రెండు విధాలైన వైఖరుల ను గురించి ప్రధాన మంత్రి వివరించారు. ఒక పక్క నమామి గంగే ద్వారా గంగ శుద్ధి కి ప్రచార ఉద్యమాన్ని చేపట్టడం జరిగింది, మరొక పక్క 'అర్థ్ గంగ' ను అమలు పరచడం జరుగుతోంది అని ఆయన చెప్పారు. 'అర్థ్ గంగ' లో భాగం గా, గంగ పారే రాష్ట్రాల లో ఆర్థికంగా చైతన్యశీలం అయినటువంటి వాతావరణాన్ని ఏర్పాటు చేసేందుకు చర్యల ను తీసుకోవడమైంది అని ఆయన తెలిపారు.

క్రూజ్ లో మొట్టమొదటిసారి గా యాత్ర లో పాలుపంచుకొనే విదేశీ పర్యటకుల ను ఉద్దేశించి ప్రధాన మంత్రి మాట్లాడుతూ, "ఈ రోజు న భారతదేశం లో అన్నీ ఉన్నాయిబీ మీ ఊహ కు అందని అనేక అంశాలు సైతం ఇక్కడ ఉన్నాయి." అని పేర్కొన్నారు. వ్యక్తుల ను వారి ప్రాంతం లేదా వారి ధార్మిక విశ్వాసం, లేదా వారి వర్గం, లేదా వారి దేశం ఎటువంటివి అన్నదానితో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరి ని విశాల హృదయం తో భారతదేశం ఆహ్వానిస్తున్నందువల్ల ఈ దేశాన్ని మనసు పెట్టి మాత్రమే అనుభూతి ని చెందవచ్చు అని కూడా ఆయన చెప్తూ, ప్రపంచం లో నలుమూల లకు చెందిన యాత్రికుల కు స్వాగతం పలికారు.

ఈ క్రూజ్ యాత్ర తాలూకు అనుభూతి ని గురించి ప్రధాన మంత్రి వివరిస్తూ, దీని లో ప్రతి ఒక్కరి కీ ఏదో ఒక విశిష్టత ఉందని వెల్లడించారు. ఆధ్యాత్మిక అనుభూతి ని కోరుకొనే వారు కాశీ, బోధ్ గయ, విక్రంశిల, పట్ నా సాహిబ్, ఇంకా మాజులీ వంటి ప్రదేశాల కు వెళ్ళవచ్చును. బహుళ దేశాల పర్యటనానుభూతి ని కోరుకొనే వారు బాంగ్లాదేశ్ లోని ఢాకా మీదు గా పయనించే అవకాశాన్ని పొందుతారు, భారతదేశం లోని ప్రాకృతిక వైవిధ్యాన్ని గమనించాలి అనుకొనే వారిని ఈ జల యాత్ర సుందర్ బన్స్ మరియు అసమ్ లోని అరణ్యాల

(మిగతా 2లో)

## షిర్డీ హైవేపై ఘోర రోడ్డు ప్రమాదం

## 10 మంది భక్తులు మృతి



షిర్డీ: మహారాష్ట్రలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఓ ప్రైవేటు బస్సు, లారీ ఎదురెదురుగా ఢీకొన డంతో 10 మంది భక్తులు మరణిం చారు. ఈ ఘటన నాసిక్ జిల్లా పథారే సిన్నార్ సమీపంలో నాసిక్-షిర్డీ హైవేపై చోటు చేసుకుంది.

బస్సులో అంబర్‌నాథ్ థానే ప్రాంతానికి చెందిన 50 మంది సాయి భక్తులు.. షిర్డీకి బయల్దేరారు. పథారే ప్రాంతంలో బస్సు-లారీ ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో పది మంది ప్రాణాలు కోల్పోయారు. బస్సులో ప్రయాణిస్తున్న చాలా మంది తీవ్రంగా గాయపడ్డారు.

(మిగతా 2లో)

## 26 న శ్రీ జ్ఞాన సరస్వతి మహా యజ్ఞం



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): శంకర మఠం రోడ్డులో గల శ్రీ ఉమా రామ లింగేశ్వర ఆలయంలో శుక్రవారం సాయంత్రం జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఆంధ్రప్రదేశ్ సాధు పరిషత్ అధ్యక్షులు శ్రీ స్వామి శ్రీ నివాసానంద సరస్వతి మాట్లాడుతూ, ఈనెల 26 వ తేదీన పెద్ద వాల్తేరు శ్రీ పాల మాంబ గుడి వెనుక ఏయూ కొత్త గ్రౌండ్ లో శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి జన్మ దినం వసంత పంచమి నాడు శ్రీ జ్ఞాన సరస్వతి మహా యజ్ఞం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం విరాట్ హిందూ సంఘ్, వాసవి క్లబ్ గ్రేటర్ విశాఖ కపుల్స్, అట్లూరి నారాయణ రావు ఛారిటబుల్ ట్రస్ట్, విశ్వ భారతి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా వారి ఆధ్వర్యంలో జరుగుతుందని తెలిపారు. ఆరోజు ఉదయం 7.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటలు వరకు 108 హోమ గుండాలతో ఈ యజ్ఞం నిర్వహిస్తామని తెలిపారు. అమ్మవారు విద్యార్థులకు ప్రతిభా పాట వాలు, పరీక్షలలో ఉత్తమ ఫలితాలు ప్రసాదిస్తారు అన్నారు. కాబట్టి తల్లి దండ్రులు తమ పిల్లలను ఈ పవిత్రమైన యజ్ఞం లో భాగస్వామ్యులను చేయాలని కోరారు. ఈ సందర్భంగా పిల్లలకు అక్షరాభ్యాసము కూడా చేయిస్తాం అన్నారు. అమ్మవారి ఆశీస్సులతోనే కాళిదాసు, పోతన వంటి కవులు జ్ఞాన వంతులు అయ్యారని తెలిపారు.

విరాట్ హిందూ సంఘ అధ్యక్షులు కె.రామచంద్ర మూర్తి

(మిగతా 2లో)

## పండగలలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి రూరల్ పరిధిలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మీరంతా మీ కుటుంభ సభ్యులతో ఆనందముగా సంక్రాంతి పండుగ జరుపుకోవాలని , అలాగే సంక్రాంతి శుభాకాంక్షలు అనకాపల్లి రూరల్ డిఎస్పి పోతిరెడ్డి శ్రీనివాసరావు తెలిపారు. స్థానికులు ఎవరైనా పండుగలకు వారి స్వస్థలములకు వెళ్ళాలి అనుకుంటే ఆ విషయం మీ సంబంధిత పోలీస్ స్టేషన్ వారికి తెలియపరచాలని విజ్ఞప్తి చేశారు. కోడి పందెములు ఆడుట, నిర్వహించుట మరియు పేకాట ఆడుట, నిర్వహించుటఅన్నవి చట్ట ప్రకారం నేరము. వాటిలో పాల్గొన్నను మరియు అక్కడ ఉన్నను మీ పై కఠిన చర్యలు పవన్ అన్నారు. అలాగే మద్యం సేవించి వాహనములు నడుపుట, బహిరంగ ప్రదేశములలో మద్యము సేవించుట వంటివి చేసినట్లయితే శిక్షార్హులని తెలిపారు. సంక్రాంతి పండుగ పేరున చట్ట వ్యతిరేఖ చర్యలు చేపడితేకఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు. అనుమానస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలిసు వారికి సమాచారం తెలియచేయాలని. వాహనములను

(మిగతా 2లో)

## ప్రారంభమైన భోగి, సంక్రాంతి సంబరాలు



హిందువులకు అత్యంత ప్రధానమైన పండుగలలో ముఖ్యమైనవి భోగి, సంక్రాంతి, కనుమ. భోగి, మకర సంక్రాంతిని ప్రజలు అత్యంత ఆనందోత్సాహాలతో జరుపుకునేందుకు పట్టణాలు, పల్లెల్లో ఇంటిల్లిపాది ఏర్పాట్లు చేసుకుంటున్నారు.



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాల్లో సంక్రాంతి వేడుకలకు తెర లేచింది. పల్లెలు, పట్టణాల్లో ఉత్సాహపూరిత వాతావరణం నెలకొంది. శనివారం భోగి, ఆదివారం మకర సంక్రాంతి.. సోమవారం కనుమ.. మంగళవారం ముక్కనుమ పండగలు కావడంతో పల్లెల్లోను, పట్టణాల్లోను సంక్రాంతి శోభ వెల్లివిరుస్తోంది. ముఖ్యంగా వరిపంట చేతికి అందడంతో రైతన్నలు సంక్రాంతిని చూడ ముచ్చటగా జరుపుకోవాలని నిర్ణయించారు. ఇళ్ల ముంగిట.. ముత్యాల ముగ్గులు, ముగ్గుల మధ్య - గొబ్బెమ్మలు, హరిదాసు కీర్తనలు, డూడూ బసవన్నల విన్యాసాలు, పౌష్య లక్ష్మికి స్వాగతం పలుకుతున్నారు. సంక్రాంతి శోభతో ప్రతీ పల్లె సిద్ధమైంది. తెలతెల వారుతూనే హరి దాసులు ఇళ్ల ముంగిట ప్రత్యక్షమవుతున్నారు. 'చెంగు విడువరా.. కృష్ణా! నా చెంగు విడువరా.. అందముగా ఈ కథ వినరే రజతాచలసదనా.." అంటూ తలపై అక్షయపాత్ర, ఒక చేతితో చిడుతలు, మరో చేత్తో తంబూరా మీటుతూ శ్రీకృష్ణ లీలామృత గానాన్ని ఆలపిస్తూ వీధుల్లో సంచరిస్తున్నారు.

**తరతమ బేధాలు లేవు:** ఇంటి ముందర రంగవల్లుల నడుమ గొబ్బిళ్లను ఉంచి హరిని కీర్తించడం యువతకు ఆనవాయితీ. అందుకు సాక్షిభూతంగా హరిదాసు ప్రత్యక్షమవుతాడు. ఆయన తల మీద గుమ్మడి కాయంత పాత్ర.. ఆ పాత్ర భూమికి సంకేతం. దాన్ని తలపై పెట్టుకోవ డాన్ని తానే భూమిని ఉద్ధరిస్తున్నానని హరి చెబుతున్నట్టు సంకేతం. తాను ఏ భోగాలకూ లొంగనని.. కేవలం హరినామ సంకీర్తనకే మెచ్చి వచ్చానని.. తనకు తమ పర భేదాలు లేవని, ఇంటింటికి తిరుగుతానని చెప్పేందుకే హరినామ సంకీర్తన పఠనం హరిదాసులు ప్రత్యేక వేషధారణతో గానామృతంతో వీధుల్లో తిరుగుతారు. హరిదాసులను చూసి చిన్నారులు కేరింతలు కొడతారు. ఆయనతో కలిసి డ్యాన్సు వేస్తారు. అంతేగాక దోసిళ్లతోను, పళ్లాలతోను బియ్యం తెచ్చి అక్షయపాత్రలో పోస్తారు. ఇదిలా ఉండగా శ్రీహరి నామస్మరణతో హరిదాసు వృత్తికి పురాణ ప్రాశస్త్యం ఉంది. అక్షయ పాత్ర వైశిష్ట్యం ఎంతెంతో.. అక్షయ అంటే.. ఎప్పుడూ నిండుగా ఉండేదని అర్థం. శ్రీ మహావిష్ణువు సూర్య భగవానుడికి అందించిన ఈ అక్షయ పాత్రను పాండవుల వనవాస సమయంలో ధర్మ రాజుకు శ్రీకృష్ణుడు ఇచ్చాడని ప్రతీతి. ధర్మరాజు పట్టాభిషేక సమయంలో ఈ పాత్రను ఎవరికి

(మిగతా 2లో)

## జర్నలిస్టుల సంక్షేమమే పరమావధి : శ్రీనుబాబు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జాతీయ స్థాయిలో జర్నలిస్ట్ లు సంక్షేమానికి తమ వంతు పూర్తి స్థాయిలో కృషి చేయడం జరుగుతుందని జాతీయ జర్నలిస్టుల సంఘము కార్యదర్శి, వైజాగ్ జర్నలిస్ట్ లు ఫోరమ్ అధ్యక్షుడు గంట్ల శ్రీను బాబు తెలిపారు. శుక్రవారం ఇక్కడ అక్కయ్య పాలెం ప్రధాన జంక్షన్ లో ఉన్న ఒక ప్రైవేటు కార్యాలయం లో సంక్రాంతి పండుగ సందర్భంగా పాత్రికేయ మిత్రులకు 600 కేజీ లు కొత్త బెల్లం( ఏటువంటి రసాయనాలు మిళితం కానీ),సింహాచలం కాలెండర్ లు అందచేశారు. ఈ సందర్భముగా గా శ్రీను బాబు మాట్లాడుతూ త్వరలో ఢిల్లీ వేదికగా 13 రాష్ట్రాల జర్నలిస్ట్ ల అసోసియేషన్‌లతో ప్రత్యేక సమావేశము జరగ నుందన్నారు.. ఆ సమావేశంలో జాతీయ స్థాయిలో జర్నలిస్ట్ లు కు సంబంధించి పలు సమస్యలని పరిష్కరించాలని కోరడం జరుగు తుంది అని, అందుకు తగ్గట్లు గా అవసరమైన తీర్మానాలు అప్పుడే చేస్తామన్నారు.. రాష్ట ప్రభుత్వము పరిధిలో సమస్యలు పరిష్కారం కోసం తగిన విజ్ఞాపనలు అంద చేయాలని నిర్ణయము తీసుకోవడం జరుగుతుందన్నారు. పెండింగ్ సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తా మన్నారు.. ప్రతి యేటా సంక్రాంతికి జర్నలిస్టులకు కొత్త బెల్లం ఇస్తున్న మాదిరిగానే ఈ సంవత్సరం కూడా 600 కేజీ లు పంపిణీ చెయ్యడం జరుగు తుంది అన్నారు. జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా ప్రతి సంవత్సరమూ, ప్రతి సందర్భంలోనూ తనవంతు

(మిగతా 2లో)


# రూపాకుల ట్రస్ట్‌చే మహిళలకు చీరలు బహుమతి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** శ్రీ గాయత్రి వెల్ఫేర్ కల్చర్ యూత్ అకాడమీ , రూపాకుల విశాలాక్షి చారిటబుల్ ట్రస్ట్ , ప్రకృతి చికిత్సలయం మహారాణిపేట ఆవరణలో భోగి , సంక్రాంతి సందర్భంగా పేద మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాజ్యసభ సభ్యులు శ్రీ జి వి ఎల్ నరసింహారావు గారు ముందుగా స్వామి వివేకానంద చిత్రపటానికి , స్వాతంత్ర్య సమరయోధులు రూపాకుల సుబ్రహ్మణ్యం , ఎస్ దక్షిణామూర్తి చిత్రపటాలకు పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు .

ఈ సందర్భంగా వారు ప్రసంగిస్తూ మహిళా సాధికారతే బేటి బచావో బేటి పడావో , వన్ స్టాప్ సెంటర్స్ , ఉజ్వల, సఖి నివాస్ , మహిళా శక్తి కేంద్ర ,నిర్భయ , లక్ష్యముగా ప్రధాని మోడీ పరిపాలన సాగుతున్నదని అన్నారు .ప్రపంచ స్థాయిలో భారతావనికి గుర్తింపు , గౌరవము పెంపొందించిన ఘనత మోడీది అని అన్నారు . మహిళలకు విద్యతోపాటు , క్రీడలలో కూడా కటోరమైన శిక్షణను ఇస్తూ అంతర్జాతీయ స్థాయిలో భారతదేశము వివిధ క్రీడలలో పతకములు సాధిస్తున్నారని అన్నారు .ప్రధాని మోడీ రూపకల్పన చేసిన ఆజాద్ క అమృత్ మహోత్సవం సమరయోధులను స్మరించుకుందాం కార్యక్రమం ద్వారా భారత వనిలోని సమరయోధుల కుటుంబాలను పరామర్శించే కార్యక్రమం నిర్వహించారని , వారిని సన్మానించి అభినందించారని అన్నారు .కరోనా కష్టకాలంలో వైరస్ ను నివారించుటకు వ్యాక్సిన్ నీ అతి తక్కువ సమయంలో ప్రజలకు అందజేసి వారికి మనోధైరం కల్పించారని అన్నారు .దేశాభివృద్ధి లక్ష్యముగా పని చేస్తున్న మోడీకి ప్రజలందరూ తమ సహకారము అందించాలని కోరారు .

ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎస్ లక్ష్మీనారాయణ , డాక్టర్ ఎస్ శ్రీలక్ష్మి ,రాజీవ్ గాంధీ మానవసేవ జాతీయ అవార్డు గ్రహీత శ్రీ రూపాకుల రవికుమార్ , సుబ్రహ్మణ్యం, గేదెల శ్రీహరి , వై సత్యనారాయణ, శేషు లత , మంగ , రమణ , కొండమ్మ ,బంగారమ్మ మొదలగువారు పాల్గొన్నారు. మహిళలకు చీరలు , పండ్లు , స్వీట్స్ పంచారు.






పంచాంగం

శనివారం 14-01-2023
శుభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం హేమంత ఋతువు
పుష్య మాసం

| | |
|---|---|
| తిథి | : బ. సప్తమి ప. 02.32 |
| నక్షత్రం | : హస్త ప. 02.16 |
| వర్జ్యం | : రా. 10.28 ల 12.07 వ |


సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.
బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు
ప్రస్తుతం చెన్నైలో ఉన్నారు.
సెల్ : 9440537607

# (మొదటి పేజీ తరువాయిలు)

## పవన్ వ్యాఖ్యలపై విరుచుకుపడ్డ అమర్నాథ్

తాము కూడా అదే బాటను అనుసరిస్తామని అమర్నాథ్ హెచ్చరించారు.

**జీ20 సదస్సుకు ముమ్మర ఏర్పాట్లు**

ఇదిలా ఉండగా, ఈ ఏడాది మార్చి 3,4 తేదీల్లో జరగనున్న గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ సమ్మిట్ నిర్వహణకు పెద్ద ఎత్తున ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశించారని మంత్రి అమర్నాథ్ చెప్పారు. అలాగే మార్చి 28,29 తేదీలలో జరుగునున్న జీ20 సదస్సును కూడా విజయవంతం చేయాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గురువారం నిర్వహించిన సన్నాహక సమావేశంలో సూచించారని ఆయన చెప్పారు. రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు తీసుకొచ్చి విశాఖను, ఆంధ్రప్రదేశ్ ను ప్రపంచ పటంలో ప్రముఖ స్థానంలో నిలబెట్టాలన్నది ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని ఆయన చెప్పారు.

జీ20 సదస్సుకు 45 దేశాల నుంచి 250 మంది ప్రతినిధులు హాజరవుతున్నారని, ఇందుకోసం విశాఖను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామని అమర్నాథ్ తెలియజేశారు. క్యాపిటల్ సిటీలో జరగనున్న ఈ సదస్సులపై ప్రపంచవ్యాప్తంగా ఫోకస్ ఉంటుందని, అందుకు తగ్గట్టుగా ఏర్పాట్లు చేయాలని నిర్ణయించినట్లు ఆయన చెప్పారు. సుమారు 150 కోట్ల రూపాయల వ్యయంతో సుందరీకరణ పనులు చేపట్టనున్నట్లు అమర్నాథ్ వివరించారు.

## ప్రపంచంలోనే అతి పెద్ద నదీ జల నౌక ఎమ్‌వి గంగా విలాస్: మోదీ

తాలూకు విహారాన్ని ప్రసాదిస్తుంది అని ఆయన వివరించారు. ఈ యాత్ర 25 నదీ పాయల గుండా సాగుతుంది అని ప్రధాన మంత్రి చెప్తూ, భారతదేశం లో నదుల ను గురించిన అవగాహన ను ఏర్పరచుకోవాలి అనే తపన ఉన్నటువంటి వారికి ఈ యాత్ర చాలా మహత్వపూర్ణమైంది కాగలదన్నారు. భారతదేశం లో రక రకాల వంటకాల రుచుల ను ఆస్వాదించాలి అని కోరుకొనే వారి కి ఇది ఒక సువర్ణావకాశం అని కూడా ఆయన ప్రస్తావించారు. "భారతదేశం యొక్క వారసత్వాన్ని మరియు భారతదేశం యొక్క ఆధునికత్వాన్ని ఈ యాత్ర సాక్షాత్కరింప చేస్తుంది." అని ప్రధాన మంత్రి అన్నారు. క్రూజ్ టూరిజమ్ తాలూకు ఈ నవ యుగం ఆరంభం కావడం తో దేశం లో యువతీయువకుల కు ఈ రంగం లో సరికొత్త ఉపాధి అవకాశాలు ఏర్పడుతాయి అని ఆయన అన్నారు. "ఈ తరహా అనుభవాన్ని పొందేందుకు వివిధ దేశాల కు వెళ్ళినటువంటి విదేశీ యాత్రికులు, భారతీయ యాత్రికులు సైతం ఇక భారతదేశం లోని ఉత్తరాది ప్రాంతాల కు పయనించవచ్చును." అని ప్రధాన మంత్రి అన్నారు. క్రూజ్ టూరిజమ్ కు ప్రోత్సాహాన్ని ఇవ్వడం కోసం దేశం లోని ఇతర అంతర్ దేశీయ జల మార్గాల ను కూడా ఇదే విధమైనటువంటి అనుభూతుల ను అందించడం కోసం సన్నాహాలు జరుపుతూనే, అదే కాలం లో విలాసవంతమైన అనుభవం తో పాటు బడ్జెటు ను కూడా దృష్టి లో పెట్టుకోవడం జరుగుతున్నది అని ఆయన తెలిపారు.

భారతదేశం యొక్క వైశ్విక భూమిక ఎలాగెలాగ పెరుగుతూ పోతోందో, అదే తీరు న భారతదేశాన్ని సందర్శించాలన్న, భారతదేశాన్ని గురించి తెలుసుకోవాలన్న ఉత్సుకత కూడా అధికం అవుతోంది. ఈ కారణం గా, పర్యటన రంగం లో దశ తిరిగేటట్లు గా ప్రయత్నాలు జరుగుతున్నాయి అని ప్రధాన మంత్రి అన్నారు. గడచిన 8 సంవత్సరాల లో దేశం లో పర్యటన రంగాన్ని విస్తరింప చేయడం కోసం విభిన్న చర్యల ను తీసుకోవడమైంది అని ఆయన అన్నారు. ధార్మిక ప్రదేశాల ను అభివృద్ధి పరచడానికి ప్రాధాన్యాన్ని ఇవ్వడం జరిగింది. ఆ తరహా ప్రయాసల కు కాశీయే ఒక ప్రత్యక్ష ఉదాహరణ గా ఉంది అని ఆయన అన్నారు. సౌకర్యాల ను మెరుగు పరచినందువల్ల మరియు కాశీ విశ్వనాథ్ ధామ్ పునర్ నిర్మాణం పూర్తి అయిన అనంతరం కాశీ ని సందర్శిస్తున్న భక్తుల సంఖ్య పెరిగిపోయింది. ఇది స్థానిక ఆర్థిక వ్యవస్థ కు ఒక పెద్ద అండ గా ఉంది. అధునాతనత్వం, ఆధ్యాత్మిక వాదం మరియు విశ్వాసం కలబోసిన ఈ కొత్త టెంట్ సిటీ తీర్థయాత్రికుల కు ఒక నవ్యానుభూతి ని పంచుతుంది అని ఆయన అన్నారు.

దేశం లో 2014వ సంవత్సరం తరువాతి కాలం లో తీసుకొన్న నిర్ణయాలు, చేపట్టిన విధానాలు, అనుసరించిన దిశ ల ప్రతిబింబమే ఈనాటి ఈ కార్యక్రమం అని ప్రధాన మంత్రి అన్నారు. "21వ శతాబ్ది లో ఈ దశాబ్దం భారతదేశం లో మౌలిక సదుపాయాల పరివర్తన కు సంబంధించిన దశాబ్దం గా ఉంది. కొన్నేళ్ళ కిందట ఊహించనైనా ఊహించలేనటువంటి స్థాయి లో మౌలిక సదుపాయాల కల్పన కు భారతదేశం సాక్షి గా ఉన్నది." అని ఆయన అన్నారు. ఇళ్ళు, టాయిలెట్ లు, ఆసుపత్రులు, విద్యుత్తు, నీరు, వంట గ్యాస్, విద్యాలయాలు వంటి సామాజిక మౌలిక సదుపాయాలు మొదలుకొని డిజిటల్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ కానివ్వండి, లేదా రైలు మార్గాలు, హైవేస్ కానివ్వండి, జల మార్గాలు, వాయు మార్గాలు మరియు రహదారుల వంటి ఫిజికల్ కనెక్టివిటీ సంబంధి మౌలిక సదుపాయాల వరకు చూసుకొన్నప్పుడు, ఇవి అన్నీ కూడాను భారతదేశం సాధిస్తున్న సత్వర వృద్ధి కి బలమైన సూచికలు గా ఉన్నాయి. అన్ని రంగాల లో భారతదేశం అతి ఉత్తమం అయినటువంటి వాటి ని మరియు అతి పెద్దవి అయినటువంటి వాటి ని స్థాపిస్తోంది అని ఆయన అన్నారు.

నదీ జల మార్గాల కు సంబంధించినంత వరకు దేశం లో గతించిన కాలం లో ఘన చరిత్ర ఉన్నప్పటికీ 2014వ సంవత్సరాని కి పూర్వ కాలం లో ఈ మార్గాల ను ఉపయోగించుకోవడం అరకొర స్థాయి లోనే జరిగింది అని ప్రధాన మంత్రి అన్నారు. ఈ ప్రాచీనమైన శక్తి ని 2014వ సంవత్సరం అనంతర కాలం లో నవీన భారతదేశాన్ని దృష్టి లో పెట్టుకొని చక్కగా వినియోగించుకోవడం జరుగుతోంది. దేశం లోని పెద్ద పెద్ద నదుల లో జల మార్గాల ను అభివృద్ధి పరచడం కోసం ఒక నూతన చట్టం మరియు సమగ్రమైన కార్యాచరణ ప్రణాళిక రూపుదిద్దుకొన్నాయి అని ప్రధాన మంత్రి వివరించారు. భారతదేశం లో 2014వ సంవత్సరం వరకు చూస్తే 5 జాతీయ జల మార్గాలు మాత్రమే ఉండగా ప్రస్తుతం దేశం లో 111 జాతీయ జల మార్గాలు ఏర్పాటు అయ్యాయి, దాదాపు గా రెండు డజన్ ల జలమార్గాల లో ఈ సరికే కార్యకలాపాలు కొనసాగుతున్నాయి అని ప్రధాన మంత్రి తెలిపారు. అదే మాదిరి గా, నదీ జలమార్గాల గుండా సరకు రవాణా ఎనిమిదేళ్ళ క్రితం 30 లక్షల మెట్ రిక్ టన్నులు గా ఉన్నది కాస్తా మూడు రెట్లు మేరకు పెరిగింది అని ఆయన అన్నారు.

ఇక తూర్పు భారతం అభివృద్ధి కథనంలోకి వస్తే- తూర్పు భారతాన్ని వికసిత భారతదేశ వృద్ధి చోదకంగా మార్చడంలో నేటి కార్యక్రమాలు దోహదం చేస్తాయని ప్రధానమంత్రి అన్నారు. ఇది హల్దియా బహుళ రవాణా సాధన కూడలిని వారణాసితో సంధానిస్తుంది. అలాగే భారత-బంగ్లాదేశ్ అధికారిక మార్గం, ఈశాన్యంతోనూ అనుసంధానితమై ఉంది. దీంతోపాటు కోల్‌కతా ఓడరేవును-బంగ్లాదేశ్‌ను కూడా కలుపుతుంది. ఉత్తరప్రదేశ్, బీహార్, జార?ండ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల నుంచి బంగ్లాదేశ్ దాకా వ్యాపార సౌలభ్యం కల్పిస్తుంది.

సిబ్బందికి, నిపుణ శ్రామిక శక్తికి తగిన శిక్షణ అవసరమని నొక్కిచెబుతూ, అందుకే గువహటిలో నైపుణ్యాభివృద్ధి కేంద్రం ఏర్పాటు చేశామని ప్రధానమంత్రి తెలిపారు. అంతేకాకుండా నౌకల మరమ్మతు కోసం గువహటిలో కొత్త సౌకర్యాలను కూడా నిర్మిస్తున్నామని వెల్లడించారు. "ప్రయాణికుల నౌక కావచ్చు... రవాణా ఓడ కావచ్చు... అది ఏదైనా రవాణా, పర్యాటక రంగాలకు ఉత్తేజమిస్తాయి. అంతేకాకుండా వాటి సేవలతో ముడిపడి ఉన్న పరిశ్రమ మొత్తం కొత్త అవకాశాలను సృష్టిస్తుంది" అని ప్రధానమంత్రి చెప్పారు.

జలమార్గాలు పర్యావరణానికి ప్రయోజనకరమేగాక డబ్బు ఆదా చేయడంలోనూ తోడ్పడతాయని ఒక అధ్యయనాన్ని ఉటంకిస్తూ ప్రధానమంత్రి వెల్లడించారు. రహదారులతో పోలిస్తే జలమార్గాల నిర్వహణ వ్యయం రెండున్నర రెట్లు, రైల్వేలతో పోలిస్తే మూడింట ఒక వంతు తక్కువని ఆయన వివరించారు. జాతీయ రవాణా సదుపాయాల విధానాన్ని కూడా ప్రధానమంత్రి ప్రస్తావిస్తూ- వేల కిలోమీటర్ల మేర జలమార్గాల నెట్‌వర్క్ అభివృద్ధి చేయగల సామర్థ్యం భారతదేశానికి ఉందన్నారు. మన దేశంలో 125కుపైగా నదులు, నదీ ప్రవాహాలు ఉన్నాయని, వీటిని సరకు రవాణాతోపాటు ప్రజల నౌకా ప్రయాణానికి వీలుగా అభివృద్ధి చేయవచ్చని ఆయన స్పష్టం చేశారు. అంతేగాక ఓడరేవుల చోదిత ప్రగతి విస్తరణకు ఉత్తేజం లభిస్తుందని తెలిపారు. ఆధునిక బహుళ-ఉపకరణ జలమార్గాల నెట్‌వర్క్ నిర్మాణం అవసరం ఎంతయినా ఉందన్నారు. అలాగే బంగ్లాదేశ్ సహా ఇతర దేశాల భాగస్వామ్యంతో ఈశాన్య ప్రాంతంలో జల సంధానం బలోపేతం కావడాన్ని వివరించారు.

చివరగా- భారతదేశంలో జలమార్గాల అభివృద్ధికి సంబంధించి నిరంతర ప్రగతి ప్రక్రియ గురించి వివరిస్తూ- "వికసిత భారతదేశ నిర్మాణానికి బలమైన అనుసంధానం అత్యంత అవశ్యం" అన్నారు. భారత నదీజల శక్తితో దేశంలోని వాణిజ్య, పర్యాటక రంగాలు కొత్త పుంతలు తొక్కుతాయని ప్రధాని సంపూర్ణ విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో విహార ఓడ ప్రయాణం ఆహ్లాదకరంగా సాగాలంటూ యాత్రికులందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ తన ప్రసంగం ముగించారు. ఈ కార్యక్రమంలోఅస్సాం, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల ముఖ్యమంత్రులు హిమంతబిశ్వ శర్మ, శ్రీ యోగి ఆదిత్యనాథ్‌లతోపాటు కేంద్ర ఓడరేవులు-జలమార్గాల శాఖ మంత్రి శ్రీ సర్బానంద సోనోవాల్ తదితరులు పాల్గొన్నారు.

**నేపథ్యం... ఎంవీ గంగా విలాస్**

ఎంవీ గంగా విలాస్ విహార నౌక ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో బయల్దేరి 51 రోజులపాటు 27 నదీ వ్యవస్థల గుండా 3,200 కిలోమీటర్లు ప్రయాణించి బంగ్లాదేశ్ మీదుగా అస్సాంలోని దిబ్రూగఢ్ చేరుతుంది. విలాసవంతమైన సౌకర్యాలుగల ఈ నౌకలో 3 డెక్‌లు, 18 సూట్లు ఉండగా 36 మంది పర్యాటకులు వెళ్లవచ్చు. కాగా, ఈ తొలి ప్రయాణంలో స్విట్జర్లాండ్ నుంచి 32 పర్యాటకులు ఆద్యంతం ప్రయాణిస్తారు.

ఈ విహార నౌక దేశంలోని అత్యుత్తమ సందర్శక ప్రదేశాల మీదుగా పయనిస్తూ ప్రపంచానికి సరికొత్త అనుభూతిని కల్పిస్తుంది. మొత్తం 51 రోజుల ప్రయాణంలో పర్యాటకులు 50 సందర్శక స్థలాల్లో పర్యటిస్తారు. వీటిలో వారసత్వ ప్రదేశాలు, జాతీయ పార్కులు, నదీలోయలుసహా వివిధ రాష్ట్రాల్లోని పాట్నా (బీహార్), సాహిబ్‌గంజ్ (జార?ండ్), కోల్‌కతా (పశ్చిమ బెంగాల్), గువహటి (అస్సాం) వంటి ప్రధాన నగరాలతోపాటు బంగ్లాదేశ్ రాజధా ఢాకా కూడా ఉన్నాయి. పర్యాటకులు భారత, బంగ్లాదేశ్‌ల కళ-సంస్కృతి-చరిత్ర, ఆధ్యాత్మికతతో మమేకమవుతూ అనుభవపూర్వక జలయానం చేయడానికి ఈ పర్యటన అవకాశమిస్తుంది. నదీ విహార నౌకా పర్యాటకానికి ఉత్తేజమివ్వాలన్న ప్రధానమంత్రి దార్శనికత మేరకు ఈ తరహా నౌకా యానానికిగల భారీ సామర్థ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వం తలపెట్టింది. తదనుగుణంగానే ప్రస్తుత నౌకా విహార సేవద్వారా భారతనదీ పర్యాటక యుగంలో తొలి అడుగు పడింది.

**వారణాశిలో టెంట్ సిటీ**

గంగానది తీరాన టెంట్ సిటీ నిర్మాణంతో ఈ ప్రాంతంలో పర్యాటక రంగ సామర్థ్యాన్ని సద్వినియోగం చేసుకోవడానికి ప్రణాళిక రూపొందించబడింది. ఈ ప్రాజెక్టు నగర ఘాట్‌లకు ఎదురుగా రూపుదిద్దుకుని, ముఖ్యంగా కాశీ విశ్వనాథ క్షేత్రం ప్రారంభోత్సవం నాటినుంచి పెరిగిన పర్యాటకుల సంఖ్యకు తగినట్లు వసతి సదుపాయాలు కల్పిస్తుంది. ఈ ప్రాజెక్టుకు వారణాసి అభివృద్ధి ప్రాధికార సంస్థ 'పీపీపీ' విధానంతో రూపుదిద్దింది. పర్యాటకులు సమీపంలోని వివిధ ఘాట్‌ల నుంచి పడవల ద్వారా టెంట్ సిటీకి చేరుకుంటారు. ఇది ఏటా అక్టోబర్ నుంచి జూన్ దాకా పని చేస్తుంది. వర్షాకాలంలో నది నీటిమట్టం పెరుగుతుంది కాబట్టి మూడు నెలలపాటు మూసివేయబడుతుంది.

**అంతర్గత జలమార్గాల ప్రాజెక్టులు**

పశ్చిమ బెంగాల్‌లో హల్దియా బహుళ రవాణ ఉపకరణ కూడలిని ప్రధానమంత్రి ప్రారంభించనున్నారు. జల మార్గాల అభివృద్ధి ప్రాజెక్టు కింద ఇది రూపొందించబడింది. హల్దియా మల్టీ-మోడల్ టెర్మినల్‌కు ఏటా సుమారు 3 మిలియన్ టన్నుల (ఎంఎంటీపీఏ) సరకు రవాణా నిర్వహణ సామర్థ్యం ఉంది. అంతేకాకుండా బెర్తులు కూడా సుమారు 3,000 డెడ్‌వెయిట్ టన్నుల (డీడబ్ల్యూటీ) వరకు బరువుగల నౌకల నిర్వహణకు వీలుగా రూపొందించబడ్డాయి. ఘాజీపూర్ జిల్లాలోని సైద్‌పూర్, చోచక్‌పూర్, జమానియా, ఉత్తరప్రదేశ్‌లోని బల్లియా జిల్లాల్లోని కన్స్‌పూర్‌లో నాలుగు తేలియాడే సామాజిక జెట్టీలను కూడా ప్రధాని ప్రారంభించారు. అలాగే పాట్నా జిల్లాలోని దిఘా, నక్తా దియారా, బర్హ్, పానాపూర్, బీహార్‌లోని సమస్తిపూర్ జిల్లాలోగల హసన్‌పూర్‌లో 5 కమ్యూనిటీ జెట్టీలకు ప్రధాని శంకుస్థాపన చేశారు. ఉత్తరప్రదేశ్, బీహార్, జార?ండ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలలో గంగా నది వెంబడి 60కిపైగా పామాజిక జెట్టీలు నిర్మితమవుతున్నాయి. ఈ ప్రాంతంలోని స్థానిక సమాజాల జీవనోపాధి మెరుగుతోపాటు ఆర్థిక కార్యకలాపాల విస్తృతి వీటి లక్ష్యం. ఈ సామాజిక జెట్టీలు చిన్న రైతులు, మత్స్య యూనిట్లు, అసంఘటిత వ్యవసాయ ఉత్పత్తి యూనిట్లు, తోటల పెంపకందారులు, పూల వ్యాపారులు, కళాకారులతో కూడిన గంగానది లోతట్టు ప్రాంతాల్లో ఆర్థిక కార్యకలాపాలపై దృష్టి సారిస్తూ, ప్రజల జీవనోపాధి మెరుగులో కీలక పాత్ర పోషిస్తాయి.

ఈశాన్య భారతం కోసం గువహటిలో సముద్ర నైపుణ్యాభివృద్ధి కేంద్రాన్ని కూడా ప్రధానమంత్రి ప్రారంభించారు. ఇది ఈశాన్య భారతంలోని అసమాన ప్రతిభా సమూహాన్ని మెరుగుపరచడంలో ఇంది ఎంతగానో తోడ్పడుతుంది. అలాగే అభివృద్ధి చెందుతున్న రవాణా పరిశ్రమలో మెరుగైన ఉపాధి అవకాశాలు అందిస్తుంది. వీటితోపాటు గువహటిలోని పాండు టెర్మినల్‌లో ఓడల మరమ్మతు సదుపాయంసహా ఎలివేటెడ్ రహదారికి ప్రధాని శంకుస్థాపన చేశారు. కోల్‌కతాలోని మరమ్మతు సదుపాయానికి ఓడలు తీసుకెళ్లడం, తిరిగి తీసుకురావడానికి ప్రతి ఓడకూ నెలకుపైగా సమయం పడుతుంది. అందువల్ల పాండు టెర్మినల్ వద్ద ఓడల మరమ్మతు సదుపాయంతో విలువైన సమయం కలిసివస్తుంది. అంతేకాకుండా రవాణా ఖర్చు కూడా ఆదా అవుతుంది కాబట్టి ఇది నగదుపరంగానూ భారీ పొదుపు కాగలదు. పాండు టెర్మినల్‌ను జాతీయ రహదారి-27కు అనుసంధానించే ప్రత్యేక రహదారి 24 గంటల సంధానానికి వీలు కల్పిస్తుంది.

## షిర్డీ హైవేపై ఘోర రోడ్డు ప్రమాదం

సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని.. క్షతగాత్రులను హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతున్నవారిలో పలువురి పరిస్థితి ఆందోళనకరంగా ఉందని వైద్యులు వెల్లడించారు.

ప్రమాద ఘటనపై మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతులకు రూ. 5 లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియా ప్రకటించారు. గాయపడినవారి వైద్య ఖర్చులను పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు. ఈ మేరకు సీఎంవో ప్రకటించింది. మెరుగైన వైద్యం అందించాలన్నారు. ప్రమాద ఘటనపై దర్యాప్తునకు ఆదేశించారు.

## 26 న శ్రీ జ్ఞాన సరస్వతి మహా యజ్ఞం

మాట్లాడుతూ, అక్షరా భ్యాసం లో పాల్గొనే పిల్లలకి సామగ్రి కిట్లు పంపిణీ చేస్తామన్నారు. హిందూ ధర్మం అభివృద్ధికి పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమం నిర్వహణకు సహకరిస్తున్న ఏయూ వీసీ ప్రసాద రెడ్డి కి ధన్య వాదాలు తెలిపారు. వేద పండితులు నిర్వహించే ఈ యజ్ఞం లో విద్యార్థులు పాల్గొనేలా ఉపాధ్యాయులు, తల్లి దండ్రులు ప్రోత్స హించాలని కోరారు.

మీడియా సమావేశం లో రామ లింగేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ బొడ్డేటి రవి కుమార్, వేద పండితులు పాల్గొన్నారు.

## పండగలలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

తగు జాగ్రత్తలుతో నడిపి ఎటువంటి ప్రమాదములు జరగకుండా చూసుకోవాలని , ట్రాఫిక్ నియంత్రణ చేసే పోలీస్ అధికార్ల తో సహకరించాలని ,పోలీసుల హెచ్చరికలను పాటిస్తూ, పండుగను ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా సంతోషముగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు.

## ప్రారంభమైన భోగి, సంక్రాంతి సంబరాలు

అందించాలన్న ప్రశ్నకు కృష్ణుడు బదులిస్తూ వేయి గంటల మండపాన్ని కట్టించి బ్రాహ్మణులకు భోజనం పెట్టమని, అయితే ఆ సమయంలో తప్పనిసరిగా గంటలు మోగాలని శ్రీకృష్ణుడు సెలవిస్తాడు. ఆ ప్రకారం ధర్మరాజు బ్రాహ్మణులకు భోజనం పెడతాడు. అయితే గంటలు మోగవు. దీంతో శ్రీకృష్ణుడిని ధర్మరాజు ప్రార్థి స్తాడు. దాత్తాది శ్రీవైష్ణవునకు భోజనం పెట్టమని ఆదేశించాడు. దాత్తాది శ్రీవైష్ణవుడు తాను భోజనం చేయనని.. స్వయంపాకం ఇమ్మని కోరినట్టు.. ఆ ప్రకారం అతడు స్వయంపాకాన్ని తీసుకెళ్లి వండి గోదాదేవి సహిత శ్రీకృష్ణ మూర్తిని అర్చించి నివేదన చేసి అప్పుడు అతను భుజించగా గంటలు మోగినట్టు ప్రతీతి. అప్పుడు ధర్మరాజు అక్షయపాత్రను దాత్తాది శ్రీవైష్ణవునకు ఇచ్చినట్టు.. నాటి నుంచి వంశపారంపర్యంగా కులవృత్తిగా హరిదాసులు అక్షయ పాత్రను ధరించి సంచారం చేస్తున్నారు. ధనుర్మాసం నెల రోజులు సూర్యోదయానికి పూర్వమే శ్రీకృష్ణ గోదాదేవిలను అర్చించి తిరుప్పావై పఠించి అక్షయపాత్రను ధరించి గ్రామ సంచారం ప్రారంభిస్తారు. గ్రామ సంచారం ప్రారంభం నుంచి తిరిగి వచ్చే వరకు హరి నామ సంకీర్తన తప్ప ఇతరులతో సంభాషణ చేయడం కానీ, అక్షయపాత్ర దింపుట గాని చేయ రాదు. ఇంటికి చేరిన పిదప ఇల్లాలు పాదాలు కడిగి అక్షయపాత్రను ఆమె దింపాలి.

**జంగందేవరలు.. :** జంగందేవరలు.. శైవ భిక్షువులు. ఘంటానాదం చేస్తూ సంచరిస్తారు. హర హర మహాదేవ శంభో శంకర అంటూ శంఖం ఊదుతూ ఇళ్ల ముంగిట ప్రత్యక్షమవు తారు. జంగమయ్యలను చూసి సాక్షాత్తు భోళా శంకరుడే వచ్చినట్టుగా యువతులు, మహిళలు భక్తి పారవశ్యంతో పరవ శించిపోతారు. రామాయణ కాలంలో అరణ్యవాసంలో ఉన్న సీతాదేవిని ఎత్తుకెళ్లడానికి రావణుడు జంగందేవర వేషంలో వచ్చాడు కాబట్టే అతడ్ని సీతాదేవి సాక్షాత్తు శివుడే తన పర్ణశాల ముందుకు వచ్చాడని భావించి లక్ష్మణరేఖను సైతం దాటి వచ్చింది. భోళా శంకరుడి నిరాడంబరం, బసవేశ్వరుడి మతసామరస్యం పుణికిపుచ్చుకున్న జంగమ కులస్తుల జీవనశైలి భిన్నంగా ఉంటుంది. భిక్షాటన వారి సంప్రదాయం. వీరిలో కొందరు శివాలయాల్లో పౌరోహిత్యం చేస్తుండగా.. మరి కొందరు మఠాల్లో సేవ చేస్తున్నారు. ఎవరేది చేపట్టినా ధర్మ ప్రచారమే వారి ప్రధాన ఆశయం. స్త్రీ, పురుష బేధం లేకుండా అందరూ మెడలో లింగాన్ని ధరించి నుదుట వీబూదితో దర్శనమిస్తుంటారు. బియ్యం, పప్పు, కూర గాయలు భిక్షగా తీసుకుంటారు. ఇదిలా ఉండగా సంప్ర దాయ వృత్తి పోయి, ఎంచుకున్న ధర్మ ప్రచారానికి ఆదరణ సన్నగిల్లి, అర్చక వృత్తిలో స్థానం లభించక వారిలో చాలామంది ప్రస్తుతం అవస్థలు పడుతున్నారు. తమ మఠాధి పతులకు కూడా తగిన గౌరవం ఇవ్వడం లేదని వాపోతున్నారు.

**గంగిరెద్దు..:** ముందు వెనుకల చెరో ప్రమదునితో (శివగణం) ఎత్తయిన మూపురం శివలింగాకృతిని గుర్తు చేస్తూ శివునితో సహా తను సంక్రాంతి సంబరాలకు హాజరయ్యానని చెప్పే సంకేతం గంగి రెద్దు. ఆవు లేదా ఎద్దు ఇంటి ముందు ముగ్గులో నిలిచిందంటే ఆ నేల ధర్మబద్ధమైనదని అర్థం. మీరు చేసే దానమంతా ధర్మబద్ధమేనంటూ దానిని మేము ఆమోదిస్తున్నామని ఇంటింటికి తిరుగుతుంటారు వృషభ సహిత శంకర పరివారం.

**తిలతర్పణం:** సంక్రాంతి పర్వదినాన మాత్రం నల్ల నువ్వులతో మరణించిన పితృదేవతలకు తర్పణములివ్వడం ఎక్కువగా చేస్తుంటారు. దీన్నే పెద్దలకు పెట్టు కోవడం అంటారు. సంక్రాంతి పర్వ దినాల్లో ఆచార సంప్రదాయాలను అనుసరించి కార్యక్రమం చేస్తుంటారు. ఈ రోజు బూడిద గుమ్మడికాయ దానం ఇస్తారు.

**సంక్రాంతి నుంచి ఉత్తరాయణం..:** సంక్రాంతితో ఉత్తరాయణం మొదలవుతుంది. భారతంలో స్వచ్ఛంద మరణం కలిగిన భీష్మాచార్యుడు సంక్రాంతి పర్వ దినం వరకు ఆగి, ఉత్తరా యణంలో రథసప్తమి నాడు ప్రారం భించి, రోజునకు ఒక్కొక్క ప్రాణం చొప్పున వదులుతూ చివ రకు భీష్మ ఏకాదశి మాఘ శుద్ధ ఏకాదశి నాడు ఐదో ప్రాణాన్ని కూడా వదిలి తనువు చాలించాడు. ఆది శంకరాచార్యులు ఈ రోజునే సన్యాసం స్వీకరించారు.

## జర్నలిస్టుల సంక్షేమమే పరమావధి : శ్రీనుబాబు

సహాయ సహకారాలు అంద చేస్తున్నానన్నారు.. దసరా, దీపావళి, సంక్రాంతి.పండుగులు, విద్య, వైద్యం, క్రీడలు ఇలా అన్నిటికీ ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు..సంక్రాంతి పండుగ అందరి జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపాలని ఆయన ఆకాంక్షించారు.

# ఇక్కడ కోడి పందేలు స్పెషల్.. ఏ గ్రేడ్ పాస్ రూ.60 వేలు!?



ఆంధ్రుల అతిపెద్ద పండుగ సంక్రాంతికి ఇక తెర లేస్తోంది. పండుగ మూడు రోజులు 14న భోగి 15న సంక్రాంతి 16న కనుమ సందర్భంగా ఈ మూడు రోజుల భారీ ఎత్తున కోడి పందేలు గుండాటలు నిర్వహించడానికి అప్పుడే ఏర్పాట్లు సిద్ధమైపోయాయని అంటున్నారు. ఓవైపు పోలీసులు మరోవైపు రెవెన్యూ అధికారులు హెచ్చరికలు జారీ చేస్తున్నా నిర్వాహకులు మాత్రం కోడి పందేలకు కావాల్సిన అన్ని ఏర్పాట్లు చేసేశారని మీడియా కథనాలు పేర్కొంటున్నాయి.

ముఖ్యంగా కృష్ణ జిల్లా గన్నవరం నియోజకవర్గం కోడి పందేలుకు పెద్ద ఎత్తున సిద్ధమైందని చెబుతున్నారు. గన్నవరం నియోజకవర్గం పరిధిలోకి వచ్చే అంపాపురం హనుమాన్ జంక్షన్ ఉంగుటూరు బాపులపాడు తదితర ప్రాంతాల్లో ఇప్పటికే వందలాది ఎకరాల్లో కోడి పందేల నిర్వహణకు బరులు సిద్ధమై పోయాయని పేర్కొంటున్నారు.

అధికారి పార్టీ వైసీపీకి చెందిన కీలక నేతల కనుసన్నల్లో హనుమాన్ జంక్షన్ లో బరులు రెడీ అయ్యాయని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఒక్కొక్క బరికి రెండు ఎకరాలు చొప్పున కేటాయించారని చెబుతున్నారు. ఇప్పటికే పందేలకు హాజరయ్యేవారికి టెక్నాలజీని ఉపయోగించుకుని సోషల్ మీడియా ద్వారా వాట్సాప్ టెలిగ్రామ్ల ద్వారా సమాచారం చేరవేశారని అంటున్నారు.

మరోవైపు పోటీలకు హాజరవుతున్న వారిని వీవీఐపీలు వీఐపీలు ఇలా రకరకాలుగా విభజించి పాసులు ఇస్తున్నారని చెబుతున్నారు. ఇందులోనూ వైఐపీ ఏ గ్రేడ్ వీఐపీ బీ గ్రేడ్ వీఐపీ అంటూ విభజిస్తున్నారని తెలుస్తోంది. ఏ గ్రేడ్ పాస్ కావాలంటే రూ.60 వేలు చెల్లించాల్సిందేనని పేర్కొంటున్నారు. గ్రేడ్ బి పాస్ కావాలంటే రూ.40 వేలు వీఐపీ గ్రేడ్ పాస్ కావాలంటే రూ.25 వేలు చెల్లించాలని చెబుతున్నారు.

అలాగే కోడిపందేల్లో ప్రధాన బరిలో రూ.5 లక్షలలోపు వరకు పెద్దబరి మరొక బరిలో రూ.లక్ష నుంచి రూ.3 లక్షల వరకు వేరొక బరి ఉన్నాయి. అదేవిధంగా రూ.లక్షలోపు పందేలు కాసేవారికి నాలుగు చిన్న బరులు కూడా సిద్ధం చేశారని టాక్.

ఇక పేకాట ఆడేవారి నుంచి ఎంట్రీ ఫీజు కట్టించుకుని వారి చేతికి ట్యాగ్ వేస్తారని తెలుస్తోంది. ట్యాగ్ ఉంటేనే లోపలికి అనుమతి ఇచ్చేలా ఏర్పాట్లు చేశారు.

మరోవైపు కోడిపందేలకు భారీగా హాజరయ్యేవారిని నియంత్రించేందుకు హైదరాబాద్ నుంచి 150 మందికిపైగా బౌన్సర్లను కూడా ప్రత్యేకంగా తీసుకువచ్చారని టాక్ నడుస్తోంది.

పొరుగు రాష్ట్రాలైన కర్ణాటక కేరళ తమిళనాడు తెలంగాణా తదితర రాష్ట్రాల నుంచి వచ్చే పందెపురాయుళ్ల కోసం విజయవాడ నుండి హనుమాన్ జంక్షన్ తదితర ప్రాంతాల్లోని హెటళ్లలో ఇప్పటికే 1500 గదులను బుక్ చేశారని మీడియా కథనాలు తెలుపుతున్నాయి. ఇందులో భాగంగా ఏసీ నాన్ ఏసీ రూమ్లను ముందే రిజర్వు చేశారని టాక్.

పండుగ మూడు రోజులు నిర్వహించే కోడి పందేల ద్వారా కోట్లాది రూపాయలు చేతులు మారతాయని అంటున్నారు. ఈ క్రమంలో పండుగకు రెండు రోజుల ముందుగానే పందెం పుంజులను పామాయిల్ తోటల్లోకి తరలించారు.

పాసులు తీసుకున్నవారికి అన్ని సదుపాయాలు అందిస్తారని తెలుస్తోంది. ఏసీ హాళ్లలో మంచి రుచికరమైన చికెన్ మటన్ బిర్యానీలు అల్పాహారం కింద 15 రకాల టిఫెన్లు ఏర్పాటు చేస్తున్నారు. ఇక భోజనాలకు సైతం ప్రత్యేక మెనూ ఉందని.. వెజ్ నాన్ వెజ్ ఇలా అన్ని వంటకాలు ఉంటాయని అంటున్నారు.

# కన్నుల పండువగా సంక్రాంతి సంబరాలు



**విజయనగరం:** తెలుగువారి సంస్కృతి ప్రతిబింబించేలా సంక్రాంతి సంబరాలు కన్నుల పండువగా జరిగాయి. స్థానిక శిల్పారామంలో ప్రభుత్వ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలను మన సంప్రదాయాలు ఉట్టిపడేలా అత్యంత వైభవంగా నిర్వహించారు. ముందుగా భోగి మంటతో సంబరాలు ప్రారంభమయ్యాయి. హరిదాసు కీర్తనలు, గంగిరెద్దులూ, గాలిపటాలు, బుడబుక్కలు, కోలాటాల నడుమ, సాంస్కృతిక ప్రదర్శనలతో సంబరాలు అంబరాన్ని అంటాయి. ప్రజాప్రతినిధులు, అధికారులు, మన సంప్రదాయ వస్త్రధారణతో వేడుకలకు హాజరై అలరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సంప్రదాయ పిండివంటల పోటీలు ఆకట్టుకున్నాయి.

**మన సంస్కృతిని కాపాడాలి**

మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడాలని డిప్యుటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి పిలుపునిచ్చారు. సంక్రాంతి సంబరాలకు ముఖ్య అతిధిగా హాజరైన కోలగట్ల మాట్లాడుతూ, తెలుగువారి అతిపెద్ద పండుగ సంక్రాంతి అని అన్నారు. రైతుల కష్టఫలం ఇంటికి చేరే రోజు కాబట్టి, సంక్రాంతి పండుగను తెలుగువారు అత్యంత ఘనంగా నిర్వహించుకుంటారని అన్నారు. రైతు బాగుంటేనే సమాజం బాగుటుందన్నది సంక్రాంతి పండుగ చాటి చెబుతుందన్నారు. గతంతో పోలిస్తే మన సమాజం ఆర్ధికంగా అభివృద్ది చెందిందని, దాని ప్రభావం పండగపైనా కనిపిస్తోందని చెప్పారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, జిల్లా అభివృద్దికి కృషి చేయడం జరుగుతోందని కోలగట్ల అన్నారు.

**మహోన్నత పండుగ సంక్రాంతి**

తెలుగువారు ప్రపంచంలో ఏ మూల నున్నా, అత్యంత ఘనంగా జరుపుకొనే మహోన్నత పండుగ సంక్రాంతి అని జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు పేర్కొన్నారు. మన సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకుంటూ, ప్రతీఏటా సంక్రాంతి పండుగను గొప్పగా జరుపుకుంటున్నామని అన్నారు. గత 15 ఏళ్లలో ఎన్నడూ లేని రీతిలో ఈ ఏడాది పంటలు బాగా పండి, రికార్డు స్థాయిలో దిగుబడులు వచ్చాయని, రైతులు చాలా సంతోషంగా ఉన్నారని చెప్పారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి హయాంలో గత నాలుగేళ్లుగా పంటలు బాగా పండుతున్నాయని, విత్తు నుంచి ఉత్పత్తి వరకూ, అన్నిట్లో ప్రభుత్వం సంపూర్ణ సహకారాన్ని అందిస్తుండటమే దీనికి కారణమని అన్నారు.

**అన్నదాత సుభిక్షంగా ఉండాలి**

అన్నదాత సుభిక్షంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి ఆకాంక్షించారు. రైతు లోగిళ్లలో ధాన్యపు రాశులు కురవాలని, తద్వారా సమాజం కూడా సుఖఃసంతోషాలతో ఉండాలని కోరారు. ఈ ఏడాది అన్ని పంటలు బాగా పండాయని, చెరువులు, నదులు జలకళతో కళకళలాడుతున్నాయని అన్నారు. ప్రజలంతా రోగాల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉండాలని, ప్రతీ కుటుంబంలో ఆనందం వెల్లివిరియాలని కలెక్టర్ కోరారు.

**ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు**

సంక్రాంతి సంబరాల్లో భాగంగా ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఉన్నతాధికారులు సైతం తమ హెూదాను ప్రక్కనపెట్టి, ఈ సంబరాల్లో ఆడిపాడి అలరించారు. జిల్లా స్త్రీశిశు సంక్షేమ, సాధికారతాధికారి బి.శాంతకుమారి, స్పెషల్ డిప్యుటీ కలెక్టర్ పద్మలత, ఎపిఎం సులోచన, ఐసిడిఎస్ ఉద్యోగి సుభాషిణి పాటలు పాడి ఆకట్టుకున్నారు. మరో స్పెషల్ డిప్యుటీ కలెక్టర్ సుదర్శన దొర కర్రసాము ప్రదర్శించారు. మహారాజా ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల విద్యార్థులు సంక్రాంతి నృత్యరూపకాలతో అలరించారు. రంగవల్లుల పోటీల్లో ప్రధమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన సులోచన, ప్రవీణ, జ్యోత్స్న, పాల్గొన్న ప్రతీఒక్కరికీ బహుమతులు అందజేశారు. వంటల పోటీల్లో రమణమ్మ, దుర్గ, నాగమణి వరుసగా ప్రధమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతిరావు, స్పెషల్ డిప్యుటీ కలెక్టర్లు సుదర్శనదొర, సూర్యనారాయణ, పద్మలత, వెంకటేశ్వర్రావు, ఐసిడిఎస్ పిడి శాంతకుమారి, జిల్లా టూరిజం అధికారి పిఎన్వి లక్ష్మీనారాయణ, జిల్లా పౌర సంబంధాల శాఖాధికారి డి.రమేష్, మహారాజా సంగీత కళాశాల ప్రిన్సిపాల్ ఆర్వి ప్రసన్నకుమారి విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. రామవరం హైస్కూల్ హెచ్ఎం శ్రీనివాసరావు తన వ్యాఖ్యానంతో అలరించారు.

ఈ కార్యక్రమాల్లో ఎంపి బెల్లాన చంద్రశేఖర్, ఎంఎల్సి డాక్టర్ పి.సురేష్‌బాబు, మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, డిప్యుటీ మేయర్ కోలగట్ల శ్రావణి, జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, ఆర్డిఓ ఎంవి సూర్యకళ, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# రవాణా సుంకం పెంపుపై బుద్ధ చెణుకులు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ప్రజలపై ఈ నాలుగు సంవత్సరాల జగన్ రెడ్డి పరిపాలనలో చెత్త పన్ను, ఆస్తి పన్ను, కరెంటు చార్జీలు, ఆర్టీసీ చార్జీలు, పెట్రోల్ డీజిల్, ఇసుక, సిమెంటు, ఐరన్ ధరలు, నిత్యవసర వస్తువులు ధరల మోతలతో సతమతమవుతున్న ప్రజలకు గూడ్స్ ఆటో నుంచి బస్సులు వరకు రాష్ట్ర ప్రభుత్వం పన్నులు వెయ్యడం ద్వారా సామాన్య ప్రజలకు సంక్రాంతి కానుకగా ఇది అధిక భారం అవుతుందని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు వైసీపీ ప్రభుత్వంపై మండిపడ్డారు శుక్రవారం పార్టీ జిల్లా కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ బాదుడు వల్ల రవాణా శాఖలో ఉన్న ఒక్కొక్క లారీపై అదనంగా పదివేల రూపాయలు భారం పడుతుండగా దీని ప్రభావం బస్సు ప్రయాణకుల సీట్లపై బాదుడు బాదుడుతో ప్రయాణికులకు ప్రజలకు చుక్కలు చూపించబోతుందని జగన్ రెడ్డి వాహనదారులకు పదివేల రూపాయలు ఇచ్చి తిరిగి లాక్కుంటున్నారని బటన్ నొక్కడం ప్రజల నుండి లాగడం ఇది జగన్ రెడ్డి విశ్వనీయతకు నిదర్శనమని జగన్ రెడ్డి ప్రభుత్వం దుర్మార్గమైన చర్యని నాగ జగదీష్ ఘాటుగా విమర్శించారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేనంతగా రాష్ట్రంలో పెట్రోలు డీజిల్ ధరలు ఉండటంతో రవాణా రంగం ఇప్పటికే సంక్షోభంలో ఉందని ఇప్పుడు మరో 25 శాతం భారం పడడం వల్ల లారీ ఓనర్స్ అసోసియేషన్ కుదేలయ్యే పరిస్థితి ఉందని నాగ జగదీష్ ఆవేదన వ్యక్తపరిచారు. ఇప్పటికే పొరుగు రాష్ట్రంలో లారీలు కిరాయిలు పోటీ పడలేక లారీలు విక్రయించే పరిస్థితి వచ్చిందని పొ రుగు రాష్ట్రాల్లో ఏడాదికి గ్రీన్ టాక్స్ కింద 200 వసూలు చేస్తుంటే జగన్ రెడ్డి పాలనలో 20000 వేలు వసూలు చేయడం అన్యాయమని నాగ జగదీష్ అన్నారు. పొరుగు రాష్ట్రాల్లో మూడు నాలుగు త్రైమాసిక పన్నులు రద్దు చేయగా ఆంధ్రప్రదేశ్లో మాత్రం పన్నుల మీద పన్నులు వసూలు చేస్తూనే ఉన్నారని నాగ జగదీష్ అన్నారు. తాజాగా ప్రభుత్వం గజిట్ విడుదల చేయడం మూలిగే నక్కపై తాటికాయపడిన చందంగా ఉందని, పన్ను పెంచిన నిర్ణయాన్ని విరమించుకోవాలని లేనియెడల వాహనదారులకు మద్దతుగా కలిసి తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ప్రభుత్వానికి నాగ జగదీష్ హెచ్చరించారు.

రాష్ట్ర కార్యదర్శి కోట్నీ బాలాజీ రాష్ట్ర టిఎన్టియుసి ఉపాధ్యక్షులు ధనాలు విష్ణు చౌదరి జిల్లా కార్యదర్శి బోడి వెంకట్రావు అనకాపల్లి జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి బొడ్డేడ మురళిలి పాల్గొన్నారు

# డిసిఎంఎస్ బిఓఎస్ ఛైర్మన్‌గా ఆచార్య వెంకటేశ్వర్లు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రవిశ్వవిద్యాలయం కామర్స్ మేనేజ్‌మెంట్ విభాగం బోర్డ్ ఆఫ్ స్టడీస్ ఛైర్మన్‌గా ఆచార్య పి.వెంకటేశ్వర్లు నియమితులయ్యారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి నుంచి నియామక ఉత్తర్వులను ఆయన స్వీకరించారు. అనంతరం విభాగంలో బిఓఎస్ ఛైర్మన్‌గా బాధ్యతను స్వీకరించారు. ఆచార్య వెంకటేశ్వర్లు ప్రస్తుతం ఏయూ డాక్టర్ వి.ఎస్. కృష్ణా గ్రంధాలయం గౌరవ గ్రంధాలయాధికారిగా సేవలు అందిస్తున్నారు.


ఆర్ట్స్ కళాశాల వార్డెన్‌గా కూడా సేవలు అందించారు. ఈ సందర్భంగా ఆచార్య వెంకటేశ్వర్లును విభాగ ఆచార్యులు, ఉద్యోగులు అభినందించారు.






# అనకాపల్లి వాకర్స్ క్లబ్ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక జార్జ్ క్లబ్‌లో శుక్రవారం అనకాపల్లి వాకర్స్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇంటర్నేషనల్ వాకర్స్ క్లబ్ గవర్నర్ డాక్టర్ ఎస్.పి. రవీంద్ర ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ యు సుభ నూతన పాలకవర్గ అధ్యక్షుడు ఎల్లపు సాంబశివ, కార్యదర్శి బీశెట్టి రామకృష్ణ, కోశాధికారి రాపేటి నారాయణరావు కార్యవర్గ సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమం ప్రారంభంలో క్లబ్ వ్యవస్థాపకుడు సుంకర అల్వార్దాస్ చిత్రపటానికి సభ్యులు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఇంటర్నేషనల్ వాకర్స్ క్లబ్ గవర్నర్ రవీంద్ర మాట్లాడుతూ 1986లో తన తండ్రి అల్వార్ దాస్ స్థాపించిన క్లబ్ దేశంలోనే కాకుండా అంతర్జాతీయంగా పేరుగాంచిందని అన్నారు. ప్రతి ఒక్కరు ఉదయాన్నే నడక సాగించడం వలన మానసిక వికాసం తో పాటు స్నేహ సంబంధాలు కూడా పెంపొందించుకోవచ్చు అన్నారు. ఈ సందర్భంగా క్లబ్ సభ్యులు ఇంటర్నేషనల్ గవర్నర్ రవీంద్రను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో క్లబ్ క్యాబినెట్ సెక్రటరీ ద్వారకానాథ్, క్లబ్బు మాజీ అధ్యక్షుడు మాజీ మున్సిపల్ ఛైర్మన్ కొణతాల జగన్నాధ రావు నాయుడు, వాకర్స్ క్లబ్ ఏవిపి డాక్టర్ డి డి నాయుడు, బొడ్డేడ శేషు, లక్ష్మి రెడ్డి, జ్యోతి, ఎన్టీఆర్ మార్కెట్ యార్డ్ వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు కాండ్రేగుల జగ్గారావు, కాండ్రేగుల సత్యనారాయణ, గౌరీపతి మాస్టర్, నల్లల దేవుడు, కొణతాల రమణప్పారావు, రామకృష్ణ (బిఎస్ఎన్ఎల్) తదితరులుపాల్గొన్నారు



# మంత్రి ముత్యాలనాయుడు సంక్రాంతి శుభాకాంక్షలు

**దేవరాపల్లి, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర ప్రజలకు మకర సంక్రాంతి శుభాకాంక్షలు ... ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు.

భారత దేశంలో హిందూ పండుగలో అత్యంత ప్రాముఖ్యమైన పండుగ మకర సంక్రాంతి.

భోగి భోగభాగ్యాలు అందరికీ కలిగి ఆనందోత్సవాలు పొందాలని, సంక్రాంతితో ప్రజల జీవితాల్లో నూతన కాంతులతో సిరి సంపదలు మెండుగా నిండాలని, ప్రతి ఇంట్లో సుఖ సౌభాగ్యాలు అభివృద్ధి చెందాలని కోరుకుంటూ.

ప్రజలు సీఎం జగన్ పాలనలో అందరూ కలిసి మెలసి తోడుగా ఉంటూ పండుగ జరుపుకోవాలని కోరుకుంటూ రాష్ట్ర ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు..

# డిఇఓ కార్యాలయం ముందు ఫ్యాప్టో నిరసన ప్రదర్శన




శ్రీకాకుళం, (విశాఖ సమాచారమ్): ఫ్యాప్టో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు, బదిలీలు, ప్రమోషన్ల ప్రక్రియ కోర్టులో ఉందన్న నెపంతో ఏటువంటి సర్వీస్ నిబంధనలు లేకుండా, గతంలో ఇచ్చిన పదోన్నతులు చేపట్టకుండా, ప్రభుత్వం చేపట్టిన తాత్కాలిక పని సర్దుబాటును వెంటనే రద్దు చేయాలని కోరుతూ ఫ్యాప్టో సభ్య సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీకాకుళం జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం ముందు నిరసన ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ నిరసన ప్రదర్శనను ఉద్దేశించి ఫ్యాప్టో చైర్మన్ మజ్జి మదన్మోహన్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సర్వీస్ నిబంధనలను తుంగలో తొక్కి ప్రమోషన్లు ఇవ్వకుండా కాలయాపన చేస్తూ ఉపాధ్యాయులను తాత్కాలికంగా ప్రమోషన్ పోస్టులో పనిచేయమని ఆదేశాలు ఇవ్వడం నిబంధనలకు విరుద్ధమని, ఇది పూర్తిగా అప్రజాస్వామీకమని, తక్షణమే కౌన్సిలింగ్ నిర్వహించి ఉపాధ్యాయులకు పదోన్నతులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఫ్యాప్టో సెక్రటరీ జనరల్ కొమ్ము అప్పలరాజు మాట్లాడుతూ తాత్కాలిక సర్దుబాట్ల ద్వారా 2500 రూపాయలు చెల్లిస్తూ ఎస్ జి టి ఉపాధ్యాయులకు స్కూల్ అసిస్టెంట్ గా ప్రమోషన్ ఇవ్వకుండా పనిచేయించుకోవడం వెట్టి చాకిరీ కిందకే వస్తుందని, తక్షణమే ఈ ప్రక్రియ నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ధవళ సరస్వతి మాట్లాడుతూ ఉపాధ్యాయ సంఘాలతో గాని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ లతో కానీ మాట్లాడకుండా, చీకటి ఉత్తర్వులు విడుదల చేయడం సమంజసం కాదన్నారు. యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి ఎస్ కిషోర్ కుమార్ మాట్లాడుతూ జీవో నెంబర్ 117 అసంబద్ధాలతో కూడి ఉన్నదని, దానిపై వ్యాజ్యాలు కోర్టులో ఉండగా దొడ్డిదారిలో ప్రమోషన్లు ఇవ్వకుండా వెట్టి చాకిరికి తెర తీస్తున్నారని పేర్కొన్నారు. ఎస్సీ ఎస్టీ టిఎఫ్ ప్రధాన కార్యదర్శి కొప్పల డేనియల్ మాట్లాడుతూ నిబంధనలు లేని వెట్టి చాకిరీతో ప్రమోషన్ పోస్టులలో పనిచేయించే విధానానికి స్వస్తి పలకాలని పేర్కొన్నారు. యూటీఎఫ్ అధ్యక్షులు పొందూరు అప్పారావు మాట్లాడుతూ ఇటువంటి విధానాలు ప్రమోషన్లు ఇవ్వకుండా తప్పించుకోవడమే అన్నారు. ఏపీటీఎఫ్ 1938 వాన కామేశ్వర రావు, ప్రధాన కార్యదర్శి టెంక చలపతిరావు మాట్లాడుతూ ఉపాధ్యాయ సంఘాలు ఐక్యతతో ఇటువంటి అసంబద్ధ విధానాలను ఎదుర్కోవాలని పేర్కొన్నారు. బి టి ఏ అధ్యక్షులు పేకేటి రామారావు ప్రధాన కార్యదర్శి పి ప్రతాప్ కుమార్ మాట్లాడుతూ అసంబద్ధ విధానాలతో విద్యావిధానాన్ని నాశనం చేయడం సరికాదని పేర్కొన్నారు. ఎస్టియు అధ్యక్షులు పి తమ్మి నాయుడు, మరియు రాష్ట్ర కౌన్సిలర్ సిహెచ్ రామారావు, ప్రధాన కార్యదర్శి ఎస్వీ రమణ మాట్లాడుతూ ఉపాధ్యాయులందరూ ఇటువంటి వైఖరిని ఖండించాలని, ఇది విద్యా విధానాలకు మేలు చేయదని పేర్కొన్నారు. ఆప్టా జిల్లా అధ్యక్షులు ఎస్ గోవిందరాజు మాట్లాడుతూ ఉపాధ్యాయ సంఘాలుగా ఇటువంటి విద్యా వ్యతిరేక విధానాలను వ్యతిరేకించాలని పేర్కొన్నారు. ఈ నిరసన ప్రదర్శనలో బి వి కే గుప్తా, బి భానుమూర్తి, ఎస్ శంకర్రావు, దాసరి రామ్మోహనరావు, చావలి శ్రీనివాస్, కింతలి గురు ప్రసాద్, బోనెల రమేష్, గురువు బిల్లి గోపాలరావు, హరి ప్రసన్న, పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి గార పగడాలమ్మ గారికి ఫ్యాప్టోపక్షంగా మెమోరాండం సమర్పించడం జరిగింది. అనంతరం తాత్కాలిక ప్రమోషన్ పోస్టుల్లోకి ఉపాధ్యాయులను తీసుకునే కౌన్సిలింగ్ కేంద్రం వద్ద నిరసన ప్రదర్శన చేయడం జరిగింది.

# పన్ను పెంపునకు నిరసనగా పార్వతీపురంలో భారీ ధర్నా




పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర ప్రభుత్వం వాహన యజమానులపై భారం మోపుతూ చేసిన త్రైమాసిక రోడ్ టాక్స్ ఉత్తర్వులను తక్షణమే రద్దు చేయాలని ఆటో, మోటారు వర్కర్స్ యూనియన్, సిఐటియు పార్వతీపురం కమిటీ పాత బస్టాండ్ ఆటో,వాహనాలు స్టాండ్ లో నిరసన తెలియజేసింది. ఇప్పటికే పెట్రోల్ డీజిల్ ధరలు తిరిగి ఆటో కార్మికుల అనేక ఇబ్బందులు పడుతున్నారని ప్రయాణికులపై ఇది అదనపు భారమని ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు సిఐటియు జిల్లా కోశాధికారి గొర్లి వెంకటరమణ తెలిపారు 30% టోల్ టాక్స్ ను పెంచితే ప్రభుత్వం వాహన యజమానులతో అదనపు భారం వేసిందని యూనియన్ నాయకులు నాగభూషణ సింహాచలం భాస్కరరావు మణిభూషణ కృష్ణ వినోద్ సన్యాసినాయుడు సిఐటియు జిల్లా నాయకులు వి.ఇందిర అన్నారు. కరోనా తో కుదెలైన రవాణా రంగం ఎప్పటికీ కోలుకోలేదని పైగా టోల్ టాక్స్ వాహన యజమానులపై అదనపు భారం పడుతుందన్నారు.

ప్రతి సంవత్సరం టోల్ గేట్లు రేట్లు 15% పెంచుతున్నారు కిస్తీలు కట్టలేక కిరాయిలు రాక వాహనాలు మెయిన్ రోడ్స్ తిరిగి లారీ వాహనాలు 30 శాతం పెంచడం వలన ముల్గె నక్కపై తాటిపడ్డ పడ్డట్టు ఉందన్నారు దీనివలన దీనివలన ప్రజలపై పరోక్షంగా భారం పడుతుందని అన్నారు. మరియు రాష్ట్రంలో జీవో నెంబర్ వన్ తీసుకొచ్చి ప్రజల గొంతు నొక్కే విధంగా ప్రభుత్వం చేస్తుందని ఈ జీవో నెంబర్ 1 రద్దు చేయాలని అన్నారు.

# లబ్ధిదారులకు ఇండ్ల స్థలాలు లాటరీ పద్ధతిలో పంపిణీ చేసిన ఎమ్మెల్యే అలజంగి



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): ఇల్లు లేని పేద వారు ఎవరూ ఉండరాదు, ప్రతీ ఒక్క అర్హునికి స్థలం, ఇల్లు మంజూరు చేసి వారి సొంత ఇంటి కలను సాకారం చేసే ఏకైక ప్రభుత్వం మనది - ఎమ్మెల్యే అలజంగి జోగారావు తమకు సొంత ఇల్లు లేదు అని ఇటీవల గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే అలజంగి జోగారావు కి విన్న వించుకున్న 99 మంది అర్హులకు గతంలో జగనన్న లేఅవుట్లలలో ప్లాట్లు రీ సైజింగ్ లో ఇండ్ల స్థలం కోల్పోయిన 59 మంది లబ్దిదారులకు ఇండ్ల స్థలాల పట్టాలు ఎమ్మెల్యే అలజంగి జోగారావు పంపిణీ చేసారు పార్వతీపురం అర్బన్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నవరత్నాలు పేదలందరికీ ఇల్లు కార్యక్రమం ద్వారా ఇల్లు లేని పేదవారెవరు ఉండరాదు అనే సంకల్పంతో అందరికీ ఇళ్ల స్థలాలతో పాటు ఇల్లు మంజూరు చేసి వారి సొంత ఇంటి కలను సహకారం చేసే దిశగా చేపట్టిన కార్యక్రమంలో భాగంగా పార్వతీపురం పురపాలక సంఘంలో ఇప్పటికే సుమారు 3,100 మంది లబ్దిదారులకు ఇల్ల స్థలాలు గతంలో మంజూరు చేయగా అందులో కొంత మందికి ప్లాట్ల రీసైజింగ్లో స్థలాలు కోల్పోయిన వారికి మరియు ఇటీవల మొత్తం 14 సచివాలయంలు పరిధిలో గల 28 వార్డులలో ఎమ్మెల్యే అలజంగి జోగారావు సారధ్యంలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఇల్ల కోసం అర్జీ పెట్టుకున్న వారికి ఈరోజు పురపాలక సంఘంలో నిర్వహించిన లాటరీ పద్ధతిలో ఇండ్ల స్థలాలు పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యే అలజంగి జోగారావు చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగినది. ఈ లాటరీ పద్ధతిలో లబ్ధిదారులు ఎవరి చీటీ వారే తీసుకుని అందులో వచ్చిన నంబర్ స్థలాన్ని వారికి కేటాయించడం జరిగింది. ఈ లబ్ధిదారులు అందరికీ కూడా వెంకంపేట రెవిన్యూ పరిధిలో ఉన్న జగనన్న లేఔట్ లో స్థలాలు కేటాయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మీ అందరి జీవిత కాలం ఆశయాన్ని నెరవేర్చిన ప్రభుత్వం మనది అని ఇల్ల స్థలాలు వచ్చిన ప్రతి ఒక్కరూ తప్పక ఇల్లు నిర్మాణం సకాలంలో మొదలు పెట్టి పూర్తి చేసుకోవాలి అని ప్రభుత్వ ఆశయాన్ని పూర్తి స్థాయిలో అయ్యేలా మీరంతా మీకు వచ్చిన ఈ గొప్ప అవకాశాన్ని సద్వినీయోగం చేసుకోవాలి అని ఎమ్మెల్యే పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు చైర్ పర్సన్ బోను గౌరీస్వరి, వైస్ చైర్ పర్సన్ కొండపల్లి రుక్మిణి, వైస్ చైర్మన్ ఇండుపూరు గున్నేశ్వరరావు, మున్సిపల్ కమీషర్ రామప్పల నాయుడు, ఏం అర్ ఓ సివన్నారాయణ, వార్డుల కౌన్సిలర్ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, స్టేట్ డైరెక్టర్లు, వైసీపీ నాయకులు, లబ్ధిదారులు, మున్సిపల్ & సచివాలయంల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎఫ్ ఐపివి టీకా పరిశీలన



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): సార్వత్రిక టీకా షెడ్యుల్ లో ఈ సంవత్సరం నుండి అదనంగా చేర్చిన ఎఫ్ ఐపివి టీకా ను జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి( డి ఐ ఒ ) డాక్టర్ టి. జగన్మోహనరావు ఈరోజు 25 , 26 వార్డుల్లో వైద్య సిబ్బంది నిర్వహించిన టీకా కార్యక్రమంలో పరిశీలించారు. ఈ సందర్భంగా డి ఐ ఒ మాట్లాడుతూ ఇంతవరకు ఎఫ్ ఐపివి 6 వారాలు , 14 వారాలు వయస్సు పిల్లలకు మొదటి , రెండవ డోసులు వేయడం జరుగుచున్నదని ఈ సంవత్సరం నుండి వైద్య ఆరోగ్య శాఖ సూచనలు మేరకు మూడవ డోసు 9 నెలలు నిండిన పిల్లలకు వేస్తున్నామని ఈ రోజు మండలంలో మొత్తం 25 మంది పిల్లలకు ఎఫ్ ఐపివి టీకా మూడవ డోసు వేయడం జరిగిందని తెలిపారు. మరియు టీకా నిర్వహణ రికార్డులను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో సూపర్ వైసర్స్ పుష్ప , జయ గౌడ్ , వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# మణి భూషణ్ సంక్రాంతి పర్యాటక కానుక " కార్ టూరిజం " ప్రారంభం




విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): నగరానికి చెందిన ప్రముఖ పర్యాటక స్వచ్ఛంద సంస్థ విశాఖ ట్రావెల్ అండ్ టూరిజం ఫౌండేషన్ వారి నిర్వహణలో డిజిటల్ వీడియోస్ మరియు రాట్ గ్రూప్ ఇండియా , టీవీ టూరిజం సంయుక్త సమర్పణలో సంక్రాంతి కి పర్యాటక కానుక గా వినూత్న సేవను ప్రముఖ దర్శకుడు , జాతీయ అవార్డు గ్రహీత , సంస్థ ఫౌండర్ ప్రెసిడెంట్ డాక్టర్ మణి భూషణ్ గారి చేతులమీదుగా స్థానిక కార్యాలయం లో హీరో నిర్మాత ఆదిత్యభూషణ్ సమక్షం లో అంగరంగ వైభవంగా బ్రోచర్ ఆవిష్కరించారు . ఈ సందర్భంగా డాక్టర్ మణి భూషణ్ మాట్లాడుతూ విశాఖపట్నం నగరం లో ఆవిర్భవించిన ప్రముఖ పర్యాటక స్వచ్ఛంద సంస్థ విశాఖ ట్రావెల్ అండ్ టూరిజం ఫౌండేషన్ వారు ప్రపంచ పర్యాటకులకు వినూత్న సేవలు అందిస్తూ విజయపదం లో దూసుకుపోతున్నారు . వారి సరికొత్త సేవ " కార్ టూరిజం " కంఫర్ట్ అండ్ కస్టమైజ్డ్ ట్రావెల్ - మీ అభిరుచికి అనుగుణంగా ట్రావెల్ డిజైన్ చేసి అందిస్తున్నారు . అందులో భాగంగా ప్రతి రోజు అరకు ట్రావెల్ - టూర్ పేకేజీ అందుబాటులోకి తెస్తున్నారు . ప్రతి రోజు కార్ లో విశాఖపట్నం నుండి ఉదయం 7 గంటలకు బయలుదేరి రాత్రి 9 గంటలకు విశాఖపట్నం చేరుకోవచ్చు . ఈ ప్రయాణం లో కార్ లో నల్గురు ప్రయాణం చేయవచ్చు , ఫుల్ ఎయిర్ కండిషన్ కార్ లో ముందుగా బొర్రా గుహలు , అనంతగిరి కాఫీ మొక్కల పెంపకం మరియు కాఫీ హౌస్, పర్యాటక శాఖ రిసార్ట్ , గాలికొండాపురం వ్యూ పాయింట్స్, ఎత్తైన పర్వత శ్రేణి ,దారి పొడువునా జలపాతాలు , అరకు ట్రైబల్ మ్యూజియం , పద్మాపురం గార్డెన్స్ , చాపరాయి వాటర్ ఫాల్స్ , తిరుగుప్రయాణం లో టైడా జంగల్ బెల్స్ రిసార్ట్ మొదలగునవి చూపించి రాత్రి 9 గంటలకు విశాఖపట్నం చేరుకోవచ్చు. ఈ ప్రయాణం లో భోజనాలు , అవసరమైన చోట టికెట్లు పర్యాటకులు ఇష్టానుసారం తీసుకోవాలి. ప్రయాణం మొత్తం మీ అధీనం లో ఎక్కడైనా విశ్రాంతి, ఫొటోలు తీసుకోవచ్చు . మరి ఇలాంటి సదుపాయం అందరు వినియోగించుకోవాలి. మరింత సమాచారాన్ని 9848418582 ద్వారా పొందవచ్చు . బుక్ యువర్... ట్రావెల్ నౌ ... అని పిలుపునిచ్చారు.

హీరో నిర్మాత ఆదిత్యభూషణ్ మాట్లాడుతూ విశాఖపట్నం నుండి ప్రతి రోజు అరకు వెళ్లేందుకు సరైన రవాణా సదుపాయం పర్యాటకులకు అందుబాటులో లేనందున అంత్యంత ఆహ్లాదంగా మీ ప్రయాణాన్ని కార్ టూరిజం ద్వారా నెరవేర్చే దిశగా , ఎప్పటికప్పుడు సమాచారం అందించే విదంగా , నైపుణ్యం గల డ్రైవర్ కం గైడ్ సాయం తో అందాల అరకువాలీ ప్రయాణం సుఖవంతం చేసే విదంగా ఒక రోజు టూర్ ప్యాకేజి ఈ రోజు ప్రారంభించడం ఆనందదాయకం , విశాఖ వచ్చే ప్రతి ఒక్కరు ముందుగా వివరాలు తెలుసుకొని మీ ప్రయాణానికి కావలసిన సకల సదుపాయాలు అందిస్తున్న ఏకైక స్వచ్ఛంద పర్యాటక సంస్థ వి టి టి ఎఫ్ , తప్పకుండ ఈ సేవ అందరి మన్నలు పొంది ఈ సంక్రాంతి మకరజ్యోతి లా వెలుగులు విరజిమ్మాలని ప్రపంచ పర్యాటకులకు ఇదే మా ఆహ్వానం అని తెలిపారు .

ఈ కార్యక్రమం లో సంస్థ సీఈఓ సీత రామ స్వామి , ఎడిటర్ నీరజభూషణ్ తదితరులు హాజరయ్యారు.

# దేవాన్ష్ అప్పుడే రంగంలోకి - నారావారి పల్లెలో సంథింగ్ స్పెషల్..!

మూడేళ్ల విరామం తరువాత నారా - నందమూరి కుటుంబాలు నారావారి పల్లెకు చేరుకున్నాయి. సంక్రాంతి చంద్రబాబు స్వగ్రామంలో జరుపుకుంటున్నారు. ఎన్నికలు..వీరసింహారెడ్డి విడుదలతో అటు చంద్రబాబు..ఇటు బాలయ్య జోష్ మీద ఉన్నారు. 2019లో చివరి సారిగా ఈ రెండు కుటుంబాలు ఇక్కడే సంక్రాంతి జరుపుకున్నారు. గ్రామస్థులతో కలిసి పూజల్లో పాల్గొన్నారు. ఇప్పుడు తిరిగి అదే విధంగా రెండు కుటుంబాలు కలిసి సంక్రాంతి వేడుకల్లో పాల్గొంటున్నారు. ఈ సారి ఈ రెండు కుటంబాల్లో నారా దేవాన్ష్ స్పెషల్ అట్రాక్షన్ గా నిలిచారు. నారావారి పల్లెలో దేవాన్ష్ చేస్తున్న సందడి ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

నారావారి పల్లెలో నేటి నుంచి సంక్రాంతి సంబరాలు మొదలయ్యాయి. ఈ రోజు నారా - నందమూరి కుటుంబ సభ్యులు పాండురంగయ్యగారి పల్లెలో గ్రామస్థులతో కలిసి విందులో పాల్గొంటున్నారు. అక్కడే ప్రత్యేకంగా కార్యక్రమాలను ఖరారు చేసారు. నారావారి పల్లెలో దేవాన్ష్ సందడి ఆసక్తిగా మారింది. స్థానికంగా ఉన్న వారితో కలిసి దేవాన్ష్ పాలు పితికిన ఫొటోలు వైరల్ గా మారాయి. తొలుత చంద్రబాబు, తరువాత భువనేశ్వరి, లోకేశ్ ఇప్పుడు బ్రాహ్మణి కూడా హెరిటేజ్ వ్యాపారం నిర్వహిస్తున్నారు. ఇప్పుడు దేవాన్ష్ పాలు పితకటం పైన ఆసక్తి చూపించటంతో హెరిటేజ్ కు వారసుడు రెడీ అవుతున్నారంటూ సరదా కామెంట్స్ వినిపిస్తున్నాయి.

ఇక, అటు బాలయ్య వీరసింహారెడ్డి మూవీ రిలీజ్ కావటంతో ఆ సందడిలో బిజీగా ఉన్నారు. తొలి రోజునే భారీగా ఈ సినిమా కలెక్షన్లు సాధించినట్లుగా చెబుతున్నారు. ఇటు చంద్రబాబు ఈ పండుగ మూడు రోజులు రాజకీయాలను పక్కన పెట్టి పూర్తిగా కుటుంబ సభ్యులు..గ్రామస్థుల మధ్య సంక్రాంతి వేడుకల్లో పాల్గొంటున్నారు. పండుగ పూర్తయిన తరువాత 16వ తేదీన 16వ తేదీన చంద్రబాబు, లోకేశ్, బాలకృష్ణ తిరుగుపయనమవుతారు. 17న నారా భువనేశ్వరి, ఇతర కుటుంబ సభ్యులు హైదరాబాద్ కు పయనమవుతారు. ఈ నెల 27న కుప్పం



నియోజకవర్గం నుంచి లోకేశ్ పాదయాత్ర ప్రారంభం కానుంది.

# జోషిమఠ్ పట్టణం మునిగిపోనుందా!

## ఇస్రో సంచలన శాటిలైట్ నివేదిక



డెహ్రాడూన్: పవిత్ర పట్టణమైన జోషిమఠ్ విషయంలో భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) సంచలన నివేదిక విడుదల చేసింది. ఇస్రో, నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ (ఎన్ఆర్ఎస్సి) జోషిమఠ్ పట్టణ ఉపగ్రహ చిత్రాలను తాజాగా విడుదల చేసింది. జోషిమఠ్ పట్టణం మొత్తం మునిగిపోయే అవకాశం ఉందని భూమి క్షీణతపై ఇస్రో ప్రాథమిక నివేదికను విడుదల చేసింది.జోషిమఠ్ పట్టణ శాటిలైట్ చిత్రాలు కార్టోశాట్-2ఎస్ ఉపగ్రహం నుంచి ఇస్రో తీసుకొని పరిశీలించింది. హైదరా బాద్కు చెందిన నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ జోషిమఠ్ పట్టణంలో మునిగిపోనున్న ప్రాంతాల ఉపగ్రహ చిత్రాలను విడుదల చేసింది.

**సెన్సిటివ్ జోన్గా నరసింహ ఆలయం**

ఈ శాటిలైట్ చిత్రాల్లో ఆర్మీ హెలిప్యాడ్, నరసింహ ఆలయంతో సహా మొత్తం పట్టణం సెన్సిటివ్ జోన్గా ఇస్రో శాస్త్రవేత్తలు గుర్తించారు. ఇస్రో విడుదల చేసిన ప్రాథమిక నివేదిక ఆధారంగా ఉత్తరాఖండ్ ప్రభుత్వం ప్రమాదకర ప్రాంతాలైన జోషిమఠ్ లో రెస్క్యూ ఆపరేషన్ నిర్వహిస్తోంది. జోషిమఠ్ ప్రాంతాల్లోని ప్రజలను ప్రాధాన్యమిచ్చి సురక్షిత ప్రాంతాలకు తరలిస్తోంది. గత ఏడాది నవంబర్, డిసెంబరు నెలల్లో జోషిమఠ్ పట్టణ భూమి క్షీణించిందని శాస్త్రవేత్తలు గుర్తించారు.

**కూలిపోనున్న రహదారులు**

భూమి కుంగిపోవడంతో జోషిమఠ్-ఔలీ రహదారి కూడా కూలిపోనుందని ఉపగ్రహ చిత్రాలు చూపిస్తున్నాయి. జోషిమఠ్ పట్టణంలో భూమి కుంగిపోయిన తర్వాత ఇళ్లు, రోడ్లకు పగుళ్ల రావడంపై శాస్త్రవేత్తలు అధ్యయనం చేస్తున్నప్పటికీ.. ఇస్రో ప్రాథమిక నివేదికలో వెల్లడైన విషయాలు భయాందోళనకు గురిచేస్తున్నాయి.

# అమెరికా నుండి ఒక డాక్టర్ చిట్కాలు

మీ నాలుకను చాచి 10 సార్లు కుడివైపుకు ఆపై ఎడమవైపుకు.

50 ఏళ్ల తర్వాత మీరు అనేక రకాల వ్యాధులను అనుభవించవచ్చు. కానీ నేను ఎక్కువగా చింతిస్తున్నది అల్జీమర్స్ గురించి. నన్ను నేను చూసుకోలేకపోవడమే కాదు, కాని ఇది కుటుంబ సభ్యులకు చాలా అసౌకర్యం కలిగిస్తుంది.

ఒక రోజు, నా కొడుకు ఇంటికి వచ్చి చెప్పింది.

ఒక వైద్యుడు స్నేహితుడు. ఆమె అతనికి నాలుకతో వ్యాయామం నేర్పింది.

అల్జీమర్స్ సంభవనీయతను తగ్గించడంలో నాలుక వ్యాయామం ప్రభావవంతంగా ఉంటుంది మరియు దానిని తగ్గించడంలో / మెరుగుపరచడంలో కూడా ప్రభావవంతంగా ఉంటుంది.

1. శరీర బరువు 2. అధిక రక్తపోటు 3 మెదడులో రక్తం గడ్డకట్టడం 4. ఆస్తమా 5. సుదూర వీక్షణ 6. కాదు ఓ (వ) 7. గొంతు ఇన్ఫెక్షన్ 8. భుజం / మెడ ఇన్ఫెక్షన్ 9. నిద్రలేమి

చాలా సులభం మరియు నేర్చుకోవడం సులభం.

ప్రతి ఉదయం, మీ ముఖం కడుక్కోవడానికి, అద్దం ముందు క్రింది వ్యాయామం చేయండి:

మీ నాలుకను చాచి 10 సార్లు కుడివైపుకు,ఆపై ఎడమవైపుకు తరలించండి.

నేను ప్రతిరోజూ నా నాలుకకు వ్యాయామం చేయడం ప్రారంభించినప్పటి నుండి, నా మెదడు నిలుపుదల మెరుగుపడింది.

నా మనస్సు స్పష్టంగా మరియు తాజాగా ఉంది మరియు ఇతర మెరుగుదలలు ఉన్నాయి.

1 విజన్ తక్కువ 2 అర్థంలేని మాటలు లేవు 3. మెరుగైన ఆరోగ్యం 4. మెరుగైన జీర్ణక్రియ 5. తక్కువ జ్వరం / జలుబు

నేను బలంగా మరియు చురుకుగా ఉన్నాను.

**గమనికలు:** నాలుక వ్యాయామం అల్జీమర్స్‌ను నియంత్రించడంలో మరియు నిరోధించడంలో సహాయపడుతుంది. నాలుక పెద్ద మెదడుతో సంబంధం కలిగి ఉందని వైద్య పరిశోధనలో తేలింది. మన శరీరం వృద్ధాప్యం మరియు బలహీనంగా మారినప్పుడు, కనిపించే మొదటి సంకేతం మన నాలుక గట్టిపడటం మరియు తరచుగా మనల్ని మనం కొరుకుకోవడం.

మీ నాలుకతో తరచుగా వ్యాయామం చేయండి. అది మెదడును ఉత్తేజపరుస్తుంది, మన ఆలోచనల సంకోచాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. తద్వారా మనం ఆరోగ్యకరమైన శరీరాన్ని పొందవచ్చు.

సీనియర్ సిటిజన్లూ, దయచేసి దీన్ని అందరికీ పంపండి:

"ఈ వార్తాలేఖను అందుకున్న ప్రతి వ్యక్తి దానిని మరో పది మందికి పంపమని నేను ప్రోత్సహిస్తున్నాను. అయితే కనీసం ఒక ప్రాణమైనా రక్షించబడుతుంది. నేను నా వంతు కృషి చేసాను మరియు మీ వంతుగా మీరు నాకు సహాయం చేయగలరని ఆశిస్తున్నాను. ధన్యవాదాలు!

# సరదా సరదాగా సంక్రాంతి సంబరాలు

**విజయనగరం:** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శిల్పారామం వేదికగా జరిగిన సంక్రాంతి సంబరాలు సరదా సరదాగా సాగాయి. సంబరాల్లో భాగంగా శుక్రవారం సాయంత్రం నిర్వహించిన వివిధ కళాత్మక ప్రదర్శనలు ఆహూతులను అలరించాయి. సమాచార పౌర సంబంధాల శాఖ పర్యవేక్షణలో శుక్రవారం సాయంత్రం నిర్వహించిన సంగీత గాత్ర కచేరీలు, నాట్య విన్యాసాలు, ఫాన్సీ డ్రెస్ పోటీలు, జానపద గేయాలాపనలు ఉత్సహంగా సాగాయి. మహారాజ సంగీత కళాశాల, అమృత వర్షిణీ సంస్థ విద్యార్థులు, నిర్వాహకులు ఆలపించిన గీతాలు వీనుల విందుగా సాగాయి. ఘంటశాల కళాపీఠం భీష్మ మాస్టారి ఆధ్వర్యంలో బృంద సభ్యులు అత్యంత హృద్యంగా అన్నమయ్య కీర్తనలు ఆలపించారు. ఈ క్రమంలో జరిగిన ఫాన్సీ ఫ్రెష్ పోటీలు ఆహూతులను ఆకట్టుకున్నాయి.



పలువురు వృద్ధ కళాకారులు ఉత్సహంగా పాల్గొని పల్లె సంప్రదాయాలను ప్రతిబింబించే పలు జానపద గీతాలను ఆలపించి ఆహూతులను ఆనందింపజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన విజయనగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, డి.సి.ఎం.ఎస్. ఛైర్పర్సన్ అవనాపు భావన, జిల్లా రెవెన్యూ అధికారి గణపతిరావు కళాకారులను అభినందించారు.

**విజేతలకు బహుమతులు**

ఫాన్సీ డ్రెస్ పోటీల్లో ప్రథమ బహుమతి స్వర్ణ, ద్వితీయ బహుమతి అరుణ కుమారి, తృతీయ బహుమతి సుహాన గెలుచుకున్నారు. ముఖ్య అతిథుల చేతుల మీదుగా విజేతలకు బహుమతులు అందజేశారు. స్వచ్ఛందంగా పాల్గొన్న కళాకారులకు నిర్వాహకులు నగదు ప్రోత్సాహకం అందించింది సత్కరించారు.

పోటీలను జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి డి. రమేష్, ఐసీడీఎస్ పీడీ శాంతకుమారి, పర్యాటక శాఖ అధికారి లక్ష్మీనారాయణ, అడల్ట్ ఎడ్యుకేషన్ విభాగం డి.డి. సుగుణాకర్ రావు, మెప్మా పీడీ సుధాకర్, విజయనగరం తహశీల్దార్ బంగార్రాజు ఇతర అధికారులు పర్యవేక్షించారు.

# కోడికత్తి కేసులో కీలక పరిణామాలు- శ్రీనుకు బెయిల్ తిరస్కరణ-జగన్ కోర్టుకు రావాల్సిందే..!

ఏపీలో గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు తీవ్ర సంచలనం రేపిన కోడి కత్తి కేసులో ఇవాళ కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. విజయవాడ ఎన్ఐఏ కోర్టులో చోటు చేసుకున్న ఈ పరిణామాలు అటు నిందితుడు జనిపల్లి శ్రీనివాస్ తో పాటు బాధితుడిగా ఉన్న ప్రస్తుత సీఎం వైఎస్ జగన్ కు ఇబ్బందికరంగా మారాయి. దీంతో ఎన్ఐఏ కోర్టు ఈ కేసులో ఇవాళ జారీ చేసిన ఆదేశాలు చర్చనీయాంశమవుతున్నాయి. 2019లో వైజాగ్ ఎయిర్ పోర్టులో అప్పటి విపక్ష నేత వైఎస్ జగన్ పై కోడి కత్తితో జనిపల్లి శ్రీనివాస్ అనే వ్యక్తి దాడికి పాల్పడ్డాడు. పాదయాత్ర చేసుకుని హైదరాబాద్ కు తిరిగి వెళ్తున్న జగన్ పై శ్రీనివాస్ చేసిన దాడిలో ఆయన భుజానికి గాయమైంది. దీంతో జగన్... వైజాగ్ లో ప్రాథమిక చికిత్స చేయించుకుని హైదరాబాద్ వెళ్లిపోయారు. ఆ తర్వాత చోటు చేసుకున్న పరిణామాల్లో ఈ కేసును కోర్టు ఎన్ఐఏకు అప్పగించింది. దీంతో ఎన్ఐఏ అప్పటి నుంచి దర్యాప్తుచేస్తోంది. నిందితుడు జనిపల్లి శ్రీనివాస్ కూడా జైల్లో రిమాండ్ ఖైదీగానే ఉన్నాడు. ఈ కేసులో జనిపల్లి శ్రీనివాస్ కు బెయిల్ కోరుతూ అతని కుటుంబ సభ్యులు దాఖలు చేసుకున్న పిటిషన్ పై విచారణ జరిపిన కోర్టు.. ఇవాళ కీలక ఆదేశాలు ఇచ్చింది. వైఎస్ జగన్ పై కోడికత్తితో దాడి చేసిన కేసులో నిందితుడిగా ఉన్న జనిపల్లి శ్రీనివాస్ బెయిల్ కోసం చేసుకున్న అభ్యర్థనను విజయవాడ ఎన్ఐఏ కోర్టు ఇవాళ తోసిపుచ్చింది. ఆయనకు బెయిల్ ఇవ్వరాదని నిర్ణయించింది. వాస్తవానికి జగన్ పై కోడి కత్తితో దాడి తర్వాత అరెస్టైన శ్రీను..అప్పటి నుంచి రాజమండ్రి సెంట్రల్ జైల్లోనే రిమాండ్ ఖైదీగా ఉన్నారు. ఆయనకు బెయిల్ కోసం దరఖాస్తు చేసుకునే క్రమంలో బాధితుడిగా ఉన్న వైఎస్ జగన్ నుంచి నిరభ్యంతర పత్రం కోసం శ్రీను తల్లితండ్రులు సీఎం క్యాంపు కార్యాలయానికి కూడా వచ్చారు. సీఎం జగన్ నుంచి ఎన్వోసీ తీసుకుని బెయిల్ దరఖాస్తు చేసినా వారికి ఆశాభంగం తప్పలేదు. ఈ కేసులో బాధితుడిగా ఉన్న సీఎం వైఎస్ జగన్ కోర్టుకు రావాలని కూడా ఎన్ఐఏ కోర్టు ఇవాళ ఆదేశాలు ఇచ్చింది. ఈ కేసులో బాధితుడైన జగన్ ఇప్పటివరకూ కోర్టుకు రాకపోవడంపై న్యాయస్థానం అభ్యంతరం తెలిపింది. అలాగే కోర్టు ఇక్కడ టేప్ రికార్డర్ లా వ్యవహరించబోదని కూడా తెలిపింది. ఈ కేసులో బాధితుడిని ఇవాల్టి వరకూ ఎందుకు విచారించలేదని నిందితుడి తరపు న్యాయవాది సలీమ్ ప్రశ్నించారు. సమాధానంగా స్టేట్‌మెంట్ రికార్డు చేశామని ఎన్ఐఏ న్యాయవాది చెప్పారు. రికార్డు చేస్తే చార్జ్‌షీట్?లో ఎందుకు లేదని న్యాయమూర్తి ప్రశ్నించారు. బాధితుడిని విచారించకుండా మిగతా సాక్షులను.. విచారించి ఉపయోగం ఏముందని కోర్టు వ్యాఖ్యానించింది. బాధితుడిగా ఉన్న సీఎం కోర్టుకు రావాల్సిందేనని న్యాయమూర్తి స్పష్టం చేశారు.



కోడి కత్తి కేసులో ఎన్ఐఏ మొత్తం 56 మందిని విచారిస్తే 1 నుంచి 12 వరకూ ఉన్నవారి వాంగ్మూలాలు చార్జ్?షీట్?లో ఎందుకు లేవని ఎన్ఐఏ న్యాయవాదిని ఎన్ఐఏ కోర్టు ప్రశ్నించింది. దీంతో ఆయన వద్ద సమాధానం లేదు. దీంతో

ఈనెల 31వ తేదీ నుంచి విచారణకు ఎన్ఐఏ కోర్టు షెడ్యూల్ ప్రకటించింది. దీని ప్రకారం కోర్టుకు బాధితుడు వైఎస్ జగన్ సహా మిగతా వారంతా తప్పనిసరిగా హాజరుకావాలని జడ్జి స్పష్టం చేశారు. దీంతో ఎన్నికలకు ముందు కోడి కత్తి వ్యవహారం ఎలాంటి మలుపులు తీసుకోనుందన్న ఉత్కంఠ నెలకొంది.

# ఈ సంక్రాంతి వెలుగులు మనవే!

సంక్రాంతి... ఇదో వేడుకో, సంప్రదాయమో మాత్రమే కాదు.. అంతకుమించి. ఎందుకంటే... ఇది ముగ్గులు, కొత్త దుస్తులు, వంటలే కాదు.. మనలోని సృజనాత్మకతనీ, కెరియర్‌కు అవసరమైన నైపుణ్యాలనీ చూపించగల దారి. నిగూఢంగా ఉన్న మన సత్తాని కళ్ల ముందుకు తెచ్చే మార్గం. మనం మాత్రమే నిర్వహించగల బాధ్యత.

సంక్రాంతి పండుగ... హరిదాసులు ఉదయాన్నే ఆధ్యాత్మిక రాగాలను పలికి పాతే.. పట్టు పరికిణీల్లో పల్లె పడుచులు రంగవల్లికల సరాగాలు వల్లిస్తుంటే.. డూడూ బసవన్నలు గొబ్బెమ్మల దగ్గర తలలు ఊపుతుంటే..

ఒక పక్క భోగి మంటలు.. మరో పక్క కోడిపందాల జోరులో పెరిగిన వేడి.. పిండివంటలు గుబాళింపు ఒకవైపు.. ఉరుకులాడుతున్న పిల్లగాళ్ళ సందడి మరో వైపు.. ఇలా పండుగకు ఎన్నో కోణాలు. మరెన్నో వర్ణాలు. మూడు రోజుల పాటు పండగ ఉత్సాహం ఊరకే గోదారిలా తుళ్ళి పడుతూనే ఉంటుంది. ఇదంతా సంక్రాంతికి ఒక వైపు...

గత రెండు సంవత్సరాలుగా పండుగ సంబరం పూర్తిగా పోయింది. కరోనా కాటుతో విలవిలలాడిన జనానికి సంక్రాంతి వినోదం కరువైపోయింది. ముంచుతున్న ముప్పు రంగవల్లుగా రంగులు మారుస్తూ నీతో నేను..... అని కరోనా మనల్ని వెంబడిస్తూనే వుంది వైరస్ రక రకాలుగా అలంకరణలతో మనల్ని వెంటాడుతూనే వుంది. కొత్త సంవత్సరం, సంక్రాంతి... సంతోషాలతో సొంతూళ్ళకు వెళ్ళి సంబరంగా గడపాలనుకుంటున్న వాళ్లందరికీ ఇదొక సమస్య..... పిల్లల పట్ల , పెద్దల పట్ల ఎంతో జాగ్రత్త వహించడం అవసరం అలసత్యం పనికిరాదు. కరోనా విజృంభిస్తే తీవ్ర నష్టం. జరుగుతుంది. మన బ్రతుకుదెరువును చూసుకుంటూనే ఆరోగ్య రక్షణ కోసం శ్రద్ధ వహించాలి...

ఏడాదిలో తొలి పండుగ. ఏడాది కోసారొచ్చే పండుగ. పెద్ద పండుగ.... తెలుగు వారికే సొంతమైన పండుగ. పల్లెటూరి పండుగ. కష్టజీవుల పండుగ. జాన పదుల పండుగ.... సంక్రాంతి పండుగ. చదువు కోసమో... బతుకుదెరువు కోసమో, కారణమేదైనా కన్నతల్లికి, పుట్టినూరుకు దూరమయ్యాం. సొంత ఇంటికే బంధువులమయ్యాం. ఫర్వాలేదు.... దేశం కాని దేశంలో ఉంటేనేం. పట్టణ వాసపు జీవనంలో మగ్గితేనేం. సంక్రాంతికి మాత్రం సొంతూరుకు పరుగెడతాం. ఆఫీసులో సెలవులేదు. అయినా ఊరెళ్లాల్సిందే. ఎందుకంటారు? అమ్మ కోసమా, ఊరమ్మ కోసమా, మట్టివాసన కోసమా, మధురస్మృతుల కోసమా... ఎందుకో!?

ఉరుకుల పరుగుల జీవితం. ఊపిరి సలపని పని. ఆత్మీయతలు, అనుబంధాల ఊసే లేని క్షణాలు. ఆఫీసులో వర్క్ టార్గెట్లు. బాసులు చిర్రు బుర్రులు, సహోద్యోగుల కృత్రిమ పలకరింపులు. ఏదో తెలియని వెలితి. కాసేపు ప్రకృతిని ఆస్వాదించాలనుంటుంది. ప్రకృతి అంటే ..ఇరుకు ఇళ్లు, చిన్న చినుకులకే చీదరపుట్టించే రోడ్లు. ఎడతెరిపిలేని ట్రాఫిక్, చెవులు హోరెత్తేలా వాహనాల రొదలు. పచ్చదనమే తప్ప. ప్రశాంతత దొరకని పార్కులు. వెరసి నగర జీవనం మొత్తంగా ఒక ప్లాస్టిక్ పువ్వు మాదిరి అనిపిస్తుంది. పుస్తకాల సంచి భుజానేసుకుని పరిగెత్తే పిల్లలకైనా, ఆదరా బాదరాగా లంచ్ బాక్సులతో ఉరికే ఉద్యోగికైనా... విరామం, విశ్రాంతి కావాలి. అందుకు సంక్రాంతి పండక్కి తప్పకుండా. ఊరెళ్లాల్సిందే అంటారు పల్లె విడిచి పట్నవాసానికొచ్చిన ప్రతి ఒక్కరూ....

**నెలనాళ్ల ముందుచూపు**

మద్రాస్ ఐఐటిలో చదివే తెలుగు విద్యార్థి అయినా, బెంగుళూరులో ఆంధ్రామెస్ యజమానైనా, హైదరాబాద్‌లో పని చేసే వలస భవన నిర్మాణ కార్మికుడైనా... సంక్రాంతికి




ఊరెళ్లాలంటే నెలనాళ్ల ముందే టిక్కెట్టు రిజర్వేషన్ చేయించుకోవాల్సిందే. లేకుంటే మాత్రం ముప్పు తిప్పలు పడి మూడు చెరువుల నీళ్లు తాగినంత పనవుతుంది ప్రయాణం. ఆర్టీసీ వాళ్లు. ఎన్ని స్పెషల్ బస్సులు పెట్టనివ్వండి.. రైల్వేవాళ్లు ఎన్ని ప్రత్యేక రైళ్లు పెంచనివ్వండి... అబ్బే సరిపోవు. ఈ సంక్రాంతి సెలవు దినాల్లో నిండు చూలాల్లా కనిపిస్తుంటాయి బస్సులు, రైళ్లు. ఇక ట్రావెల్స్ యజమానులకైతే ఇదే అదును దోపిడీ ద్వారాలు తెరపడానికి. ఇక మన భాగ్యనగరంలోని మహాత్మాగాంధీ బస్టాండ్కు ఒకసారి వెళ్ళి చలి తిరునాళ్లే ఇసుక వేస్తే రాలనంత జనం. తల్లి చంకలో చంటి బిడ్డ, పక్కన లగేజీ సంచులు.. బస్సులో సీటు కోసం పరితపిస్తూ కనిపించిన కండెక్టర్ సార్లను ఖాళీలున్నాయా అని అడగటం... నిరాశలు, పెదవి విరుపులు. ఇప్పుడు మాత్రం వెళ్లాల్సిందే. ఎందుకంటే మనస్సు అనే లగేజీ సంచుల్లో ఏడాదికి సరిపడా. మధురానుభూతులను మూటకట్టుకొని తెచ్చుకోవాలిగా! మరి దేశం కాని దేశంలోని ఉంటున్న వారికి మాత్రం సొంతూరుపై మమకారం ఉండదా. పండక్కి ఊర్లో ఉండాలి. అమ్మ, నాన్నతో గడపాలి. అయిన వారందరినీ కలవాలన్న ఆశలు వారికి ఉంటాయి కదా.

**పిల్లల సంక్రాంతి**

సంక్రాంతి అంటే.. అందులో పిల్లల ఆనందాలకు అవధులుండవు. పుస్తకాల మోత ఉండదు. హోంవర్క్‌లుండవు. బడి గంట అసలే వినపడదు. ఎంచక్కా సెలవుల్లో అమ్మమ్మ వాళ ఇంటికి వెళ్లచ్చు... నాన్నమ్మ చేత బోలెడన్ని కథలు చెప్పించుకోవచ్చు. ఇంట్లో ఎన్ని పిండి వంటలున్నా, అత్తయ్య, మామయ్య ఇచ్చే డబ్బులతో కురుకురేలు కొనుక్కోవచ్చు. ఊర్లో ఉండే పిల్లలందరినీ పోగు చేసి దాగుడు. మూతలు, ముక్కు గెల్లుడు, దొంగ పోలీస్ ఆటలన్నీ ఆడుకోవచ్చు. కేరింతలు కొడుతూ గాలి పటాలు ఎగరేయవచ్చు. హరిదాసు ఎప్పుడొస్తాడా అని ఎదురుచూడటం. ఆయన కలశంలో బియ్యం పెట్టాలని తహతహలాడటం, పోటీకొచ్చిన అక్కతోనో. తమ్ముడితోనో గిల్లిగజ్జాలకు దిగటం ఇలాంటివి బోలెడన్ని ఇక భోగి రోజైతే... వీధిలో అందరికంటే పెద్ద భోగి మంట వేయాలి. పాత చెక్క ముక్కలు, బెల్లపు బుట్టలు, అట్ట పెట్టలు అన్నీ పోగుచేయాలి. ఆనాటి కోసమే తయారు చేసిన పిడకల దండను బయటకు తీయాలి. ఎవరి దండ పెద్దదో బేరీజు వేయాలి. అవన్నీ భోగి మంటలో వేసి నులి వెచ్చని ఆవిర్లను. ఒంటికి రుచి చూపించాలి. కొత్త బట్టలు తొడుక్కోవాలి. సంక్రాం తిని పెద్దల పండుగ అని కూడా పిలుస్తారు తన పెద్దలను స్మరించు కోవడం ఆనవాయితిగా వస్తుంది. హార్థిక సంబం ధాలు పూర్తిగా అడుగంటిపోతున్న ఈ రోజుల్లో కుటుంబ సభ్యులంతా కలిసి కూర్చొని భోజనం చేయడం.... కుటుంబ పెద్దలను స్మరిం చుకొని వారిని గౌరవించు కోవడం, తల్లిదండ్రుల ఆశీ స్సులు తీసుకోవడం ఇవన్నీ సంక్రాంతి మాత్రమే కల్పించిన సందర్భం. ఎక్కడెక్కడో నివశిస్తున్న అన్నదమ్ములు, అక్కచెల్లెళ్లు అందరూ కలవడం అన్నది తర్వాత తరాలకు కుటుంబ ఆత్మీయతలు, అనుబంధాల గురించి తెలియచేసే మంచి క్రతువు.

**సంక్రాంతి సందళ్లు**

సంక్రాంతి పండుగకు తెలుగు లోగిళ్లన్నీ సందళ్లతో, సంతోషాలతో, ఆటపాటలతో, సరదా లతో వెరసి నూతనోత్సాహాలు వెల్లివిరుస్తాయి. ముఖ్యంగా...ఇంటికి కొత్త అల్లుడు రావడం, వారికి అత్తింటివారు కొత్త బట్టలు పెట్టడం, బావల్ని మరదళ్లు ఆటపట్టించడం ఆనవాయితీ. ఇక ఈ సంక్రాంతికి కొత్త సినిమాలు అందులోనూ పెద్దహీరోల సినిమాల సందడి ప్రత్యేకం. పండగపూట ఊరికి దగ్గర్లోని టూరింగ్ టాకీసు వెళ్లడం షరామామోలే. గతంలో అయితే బంధుమిత్రులు అందరూ కలిసి ఎడ్లబండి కట్టుకొని మరీ తెరబొమ్మ చూడ్డానికి వెళ్లేవారట, ఇప్పుడు కాలం మారింది. ఇంట్లో టెలివిజన్, కావల్సినన్ని సినిమాలు. కానీ అవన్నీ సంక్రాంతి పూట బలాదూర్. ఇక అసలు సిసలైన సంక్రాంతి. గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో ఎడ్ల పోటీలు. అవి చూడ్డానికి చుట్టు పక్క ప్రాంతాల నుంచి వచ్చే జనం, సందడే సందడి. గోదావరి జిల్లాల్లో కోడి పందేల గురించి చెప్పనక్కర్లేదు. ఇతర రాష్ట్రాల నుంచి కూడా బడా బడా బాబులంతా కొబ్బరితోటలు, చింత తోపుల్లో చొరబడి కోట్ల రూపాయలతో కోళ్ల పందేలు కాస్తారు. ఇంకా కొన్ని సంక్రాంతి సరదా ఆటలు కూడా ఉన్నాయి. టెంకాయాట.. ఉల్లి పాయాట, నిమ్మ కాయాట, సంక్రాంతి సమయంలో పొలాలన్నీ ఖాళీగా ఉంటాయి. అక్కడ కొంత మంది రైతులు ఒకచోట చేరి ఈ ఆటలు ఆడతారు. ఎవరు వీటిని తక్కువ సమయంలో ఎక్కువ దూరం విసురుతారో వారు పందెంలో గెలిచినట్టు ఆరుగాలం పండించిన పంట చేతికొస్తుంది. చేతిలో డబ్బులాడతాయి. అప్పటిదాకా సరదాలు సంతోషాలు తెలియని రైతులు సంక్రాంతికి మాత్రం రకరకాల పందేలు కాచి సరదాలు తీర్చుకుంటారు.

**పాత మిత్రుల కలయిక**

పండక్కి ఊరెందుకెళుతున్నావు అని ఎవరైనా అడిగితే ఏమి సమాధానం చెప్పాలో తెలియక పోయినా మనస్సు మాత్రం వెంటనే ఒకటి గుర్తుచేసు కుంటుంది 'చిన్న నాటి స్నేహితుల్ని కలవచ్చు అని. నిజమే సొంతూర్లో కట్టికట్టని లాగులతో ఎన్నో ఏళ్లు కలిసి వాళ్లతో తిరిగుంటారు. కోతి కొమ్మచ్చిలు ఆడుంటారు. చింత చెట్లు ఎక్కుంటారు. దొంగతనంగా మామిడి పిందెలు తెంపుంటారు. ఏం చేద్దాం. కాలం విడదీసింది. బతుకు తెరువు కోసం తలోదిక్కు పోయారు. అయితేనేం... సం క్రాంతి పండుగకు అందరం కలుద్దాం.. అని ఫేస్‌బుక్‌లోనో, సెల్‌ఫోన్లలోనో ముందే సమా చారం అందుతుంది. కలవాల్సిన రోజు రానేవచ్చింది. ఊరి బొడ్డురాయి దగ్గర మొదలవు తుంది. కలయిక. శీను గాడెక్కడ... సురేష్ గాడెక్కడ. రాజేష్ ఎక్కడున్నాడో ఫోన్ చేయి... నరేష్ ఇంకా రాలేదా వాట్సప్‌లలో మెసేజ్ ఇవ్వు.. అంటూ బోలెడన్ని ఊసులు. అంతలో బడి రమ్మని పిలుస్తుంది. ఒక్కసారిగా ఆ బడి గోడలు సెల్యూలాయిడ్లవుతాయి. చిన్న నాటి జ్ఞాపకాలన్నీ అందులో బొమ్మలుగా మెదులుతాయి. మిత్రు లంతా కలసి గ్రామాభివృద్ధి విషయాలూ చర్చిస్తారు. అందులో భాగంగా సాంస్కృ తిక కార్యక్రమాలు నిర్వహించడం పరిపాటి. ఆటల పోటీలు, పాటల పోటీలు... క్రికెట్, కోకో, వాలీ బాల్ లాంటి క్రీడా పోటీలు నిర్వహిస్తారు. సాంఘిక నాటికలనూ ప్రదర్శిస్తారు. గతంలో అయితే గ్రామంలోని కొంత మంది. యువకులు కలసి పండుగ పది రోజుల ముందు నుండే కోలాటం, చెక్క భజన నేర్చుకొని పండుగ రోజు ప్రదర్శనలిచ్చేవారట నేటికీ కొన్ని పల్లెల్లో సంక్రాంతి సాయంత్రాలు కోలాటాలు, చెక్క భజనలు, తోలు బొమ్మలాటలు వంటి జానపదుల నృత్యాలతో కోలాహలంగా ఉంటాయి.

**'మధుర స్మృతుల' మూట**

ఏడాది నుంచి ఎదురు చూసిన పండుగ రానే వస్తుంది. మూడు రోజుల పండుగ మురి పిస్తుంది. ఆ మురిపెంలో మూడు రోజులు మూడు క్షణాల్లా కరిగిపోతాయి. మళ్లీ మామోలే. బతుకు జీవుడా అంటూ కడుపు చేత పట్టుకొని, కన్నతల్లిని, సొంతూరుని వదిలి ప్రయాణం.

అబ్బా.... పండుగ అప్పుడే. అయిపోయిందా అనిపిస్తుంది. పిల్లలు రామని మారం చేస్తారు. పెద్దల మనస్సుల్లో కూడా తెలియని అలజడి. కానీ తప్పదు. అమ్మ కట్టించిన పిండివంటల సంచులు... పప్పుధాన్యాల మూటలు, బియ్యపు గోతాలు... వారి కన్న ప్రేమకు ఈ మూటలు కొలమానాలు మాత్రం కాదు. ఉదయాన్నే పది గంటలకే ఆఫీసులో అటెండ్ కావాల్సిన అబ్బాయిగారు. ప్రాజెక్ట్ వర్క్ పక్కన పెట్టి మరీ వచ్చిన అమ్మాయి గారు, మొదటి పిరియడ్ మిస్ కాకుండా బడిబాట పట్టాల్సిన బుజ్జాయి గారు.. మోయలేని మూటలతో, మనస్సంతా భారంతో అందరి అడుగులు భారంగా ముందుకు సాగుతుంటాయి. ఎక్కాల్సిన బస్సు. రానే వస్తుంది. మనస్సును మాత్రం వదిలేసి... మనుషుల్ని మాత్రమే తీసుకెళ్లడానికి. ఆ బస్సు కదులుతుంటే... అమ్మ కళ్లలో కృష్ణమ్మలు పొంగుతాయి. నాన్న గుండె చిన్నబోతుంది. తిరుగు ప్రయాణపు చిర్రుబుర్రులు మళ్లీ మొదలు. ఆపసోపాలు, ఇక్కట్లు అన్నీ భరించి ఎవరి గమ్యాలకు వారు చేరుకుంటారు. పండుగకు ఊరు వెళ్లని మిత్రులు, పల్లెటూరే తెలియని స్నేహితులకు, ఆఫీసులో సహోద్యోగులకు అరిశెలు, అమ్మ చేతి పిండి వంటలు రుచి చూస్తారు. సంక్రాంతి పంచుకుంటారు. అవి విన్నవారు. అరిసె తిన్నవారు అమ్మని, ఊరుని పొగడక మానరు. ఏడాదికి సరిపడా మధుర స్మృతుల మూటల్ని మాత్రం అలాగే మదిలో దాచుకుంటారు మళ్లీ సంక్రాంతి వరకూ...

**ముగ్గుల పండుగ**

సంక్రాంతి అంటేనే ముగ్గుల పండుగ, నెల మొదలు నుండే ఎలాంటి ముగ్గులు పెట్టాలి. ఎన్ని చుక్కల ముగ్గులు పెట్టాలి. వాటికి ఏయే రంగులద్దాలి..... అమ్మాయిల మది ఇలాంటి ఆలోచనలతో నిండిపోతుంది. మా వీధిలో అందరికన్నా పెద్ద ముగ్గు నేనే వేయాలి. అందరి ముగ్గు కన్నా నా ముగ్గే బావుండాలి. ఎన్ని ఆశలు. ఎంత స్వార్థం. ఎవరైనా నీ ముగ్గు బాగుంది అని పొరపాటున అన్నారనుకో... ఇక ఒలంపిక్స్ బంగారు పతకం వచ్చినంత ఆనందం. అయినా ఒలంపిక్స్ ముగ్గుల పోటీకూడా చేరిస్తే బాగుంటుందేమో! అందులో మన తెలుగు అమ్మాయిలకే అన్నీ పతకాలు. ముగ్గులు పెట్టడంలో మన వారిది అందె వేసిన చెయ్యి కదా! ఈ పప్పులన్నీ ఉడకాలంటే ఊరిలో ఉండాలి. మాస్టర్ డిగ్రీ తీసుకొని ఉద్యోగాల వేటకోసం అమీర్పేట్ వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్లో ఉండే అమ్మాయిలు... ప్రాజెక్ట్ వర్క్ నిమిత్తం బెంగళూరులో బస చేస్తున్న యువతులు ...వీరి పరిస్థితి ఏమిటి. కాంక్రీట్ జంగిల్ నివాసంలో ముగ్గులు పెట్టే స్థలం ఎక్కడ. అంత సమయమెక్కడ. అందుకే సంక్రాంతికి ఊరు వెళ్లాలి. ఉన్న మూడు రోజులు అమ్మకు అసలు అవకాశం ఇవ్వకూడదు. ఇంటి ముందు పెద్ద పెద్ద చుక్కల ముగ్గు పెట్టాలి. రథం ముగ్గు వేయాలి. అమ్మ లంగా ఓణీ కట్టుకోమంటుంది. నానమ్మ చీర కట్టుకోమంటుంది. అమ్మ, నానమ్మ ఇద్దరి మాట వినాలి. ఉదయం లంగా ఓణీ, సాయంత్రం చీర. సరిపోతుంది. పెరటిలో ఉన్న కనకాంబరం చెట్లు తనకోసమే దాచిన పూలన్నీ తలలో తురమాలి. స్నేహితురాళ్లతో సరదా కబుర్లాడాలి. ఊరిలో పెట్టే ముగ్గుల పోటీలో పేరు ఇవ్వాలి. సాయంత్రం పూట నిర్వహించే కుర్చీలాటలో పాల్గొనాలి. బహుమతులన్నీ గెలుచుకోవాలి. అవన్నీ వచ్చే ఏడాది వరకూ తీపి చిపెట్టుకోవాలి.

## ఆకర్షణీయమైన భవిష్యత్తు వీక్షణను ప్రదర్శించిన కియా ఇండియా

నేషనల్, (విశాఖ సమాచారమ్): దేశంలో అతి వేగంగా పెరుగుతున్న కారు తయారీదార్లలో ఒకటైన కియా ఇండియా, భవిష్యత్తు గురించి ఒక వీక్షణాన్ని చూపించింది. దీని ప్రకారం ప్రయాణం మరింత సుస్థిరంగా, కొత్తగా మరియు నిజంగా కనక్ట్ చేయబడి ఉంటుంది. బ్రాండ్ తన సరికొత్త-ఎలక్ట్రిక్ ఎస్ యూవీ కాన్సెప్ట్ - ద కియా కాన్సెప్ట్ ఈవీ9ను కూడా ఆటో ఎక్స్ పో 16వ ఎడిషన్ లో విడుదల చేసింది. సుస్థిరమైన ప్రయాణం పరిష్కారాలు అందించే సంస్థగా తన కలను తెలియచేసింది. ఒక ఆధునిక భవిష్యత్తును తీర్చిదిద్దుతూ, బ్రాండ్ కియా కేఏ4, లగ్జరీ ఆర్ వీని కూడా చూపించింది, ఇది ఆధునిక డిజైన్, ప్రపంచ స్థాయికి చెందిన భద్రత, నవ్యత మరియు ఆధునిక డ్రైవ్ డైనమిక్స్ యొక్క సామర్థ్యాలను అందిస్తోంది. కంపెనీ ఈవీ సంబంధిత ఆర్ & డీ, తయారీ మరియు మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం భారతదేశంలో రూ. 2,000 కోట్ల పెట్టుబడిని కూడా ప్రకటించింది.

బ్రాండ్ పర్పస్ బిల్ట్ వెహికిల్స్ (పీబీవీలు0 శ్రేణిలోకి ప్రవేశించడాన్ని కూడా బ్రాండ్ ప్రకటించింది. ప్రత్యేక సంస్థలు యొక్క తీరని అవసరాలను పరిష్కరించింది. పెవిలియన్ లో ప్రదర్శించడిన పీబీవీలలో కారెన్స్ ఆధారంగా పోలీసు వ్యాన్, అంబులెన్స్ లు ఉన్నాయి. ఆటో ఎక్స్ పో 2023 16వ ఎడిషన్ లో కియా ఇండియా రెండు దీర్ఘకాల అవధుల సీఎస్ఆర్ చొరవలు - ప్రాజెక్ట్ డ్రాప్ (డవలప్ రెస్పాన్సిబుల్ అవుట్ లుక్ టువర్డ్స్ ప్లాస్టిక్) మరియు ప్రాజెక్ట్ ఉపహార్ లకు కూడా కట్టుబడింది.

## నగర ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన మేయర్, కమిషనర్



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, కమిషనర్ పి రాజాబాబు నగర ప్రజలకు భోగి, సంక్రాంతి, కనుమ పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. భోగి మంటలతో మీ సమస్యలన్నీ మటుమాయం కావాలని, సంక్రాంతికి సిరిసంపదలు మీ ఇంట చేకూరాలని, కమ్మని పిండి వంటలతో కనుమ పండుగ జరుపుకోవాలని నగర ప్రజలకు ఈ సందర్భంగా తెలిపారు.

## రామనారాయణంలో రంగోలీ పోటీలు



విజయనగరం, (విశాఖ సమాచారమ్): ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం రామనారాయణంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా రంగోలీ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలకు చక్కటి స్పందన లభించింది. ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన జి దివ్యభారతి,జి.విజయ, సుశీలలకు బహుమతులను ఎన్ సి ఎస్ ట్రస్ట్ సభ్యులు నారాయణం శ్రీనివాస్, తిరుమల తిరుపతి దేవస్థానం వెంకటేశ్వర వేద విజ్ఞాన పీఠం వైస్ ప్రిన్సిపాల్ ఎస్ సంపత్ కుమార్ బహుమతులను ప్రదానం చేసారు.

## బియ్యం పంపిణీలో సమస్యలపై టోల్ ఫ్రీ నెంబర్ 1967
### జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్



విజయనగరం: రేషన్ బియ్యం పంపిణీలో అవకతవకలు జరిగినా, సమస్యలున్నా తన దృష్టికి తీసుకురావాలని జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ తెలిపారు. ప్రజల సౌకర్యార్థం టోల్ ఫ్రీ నెంబర్ 1967ను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు శుక్రవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో పేర్కొన్నారు. క్షేత్ర స్థాయిలో బియ్యం పంపిణీలో లేదా ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఇబ్బందులు ఉన్నా తూనికలు, కొలతల విషయంలో లోపాలు తలెత్తినా ఫిర్యాదు చేయవచ్చని, వినియోగదారుల సంరక్షణ చట్టం-2019 ప్రకారం పరిష్కరించి తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఇంటిగ్రేటెడ్ కాల్ సెంటర్ సేవలను రైతులు, సామాన్య ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## సంక్రాంతి వేళ అంతా శుభం జరగాలి



విజయనగరం: తెలుగు ప్రజలకు అత్యంత ప్రీతిపాత్రమైన సంక్రాంతి పండగను ప్రతి ఒక్కరూ సంతోషంగా జరుపుకోవాలని.. అందరికీ శుభం జరగాలని ఆకాంక్షిస్తూ కలెక్టర్ సూర్యకుమారి జిల్లా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని, పంటలు బాగా పండాలని, సిరి సంపదలతో తులతూగాలని కోరుకున్నారు. జిల్లా ప్రజలకు దేవుడు మంచి ఆరోగ్య ప్రసాదించాలని.. సిరి సంపదలతో సుభిక్షంగా ఉండాలని వేడుకున్నారు. పండగ శుభ వేళ ప్రతి ఇంటా సంతోషాల నిండుగా ఉండాలని.. ఆట పాటలతో సరదాగా గడపాలని కోరుకున్నారు.

# విశాఖ వైసీపీ కార్యాయంలో సంక్రాంతి సంబరాలు





విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): శుక్రవారం స్థానిక వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సంక్రాంతి సంబరాలు పార్టీ మహిళ విభాగం ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి వర్యులు గుడివాడ అమర్నాథ్ ,పంచకర్ల రమేష్ బాబు విశాఖ పట్నం జిల్లా పార్టీ అధ్యక్షులు,శాసన మండలి సభ్యులు,మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ పరిశీలకులు,రాష్ట్ర,జిల్లా వివిధ కార్పొరేషన్ చైర్మన్లు,కార్పొరేటర్లు,రాష్ట్ర ,జిల్లా వివిధ డైరెక్టర్లు,వార్డు పార్టీ అభ్యర్థులు,పార్టీ ముఖ్య నాయకులు,పార్టీ మహిళా ముఖ్య నాయకులు,రాష్ట్ర,జిల్లా, వార్డ,మండలం వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు,కార్యవర్గం సభ్యుల,తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపల్లిలో సంబరంగా సాగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): మాడుగుల నియోజకవర్గం దేవరాపల్లి మండలం ఏ.కొత్తపల్లి గ్రామంలో శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పండగల సాగింది. ఈ కార్యక్రమంలో మంత్రి పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు చేశారు. అందులో భాగంగా కొత్తపల్లి గ్రామంలో 21.80 లక్షల రూపాయలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి బూడి ముత్యాల నాయుడురైతు చేతనే ప్రారంభం చేయించారు.

17.50 లక్షల రూపాయలతోఏర్పాటు చేసిన వైయస్ఆర్ హెల్త్ క్లినిక్ భవనంను మంత్రి ప్రారంభం చేశారు సుమారు కోటి రూపాయల వ్యయంతో 90 వేల లీటర్ల నీటి సామర్థ్యం కలిగిన వాటర్ ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

మండల ప్రాథమిక పాఠశాలలో 18.22 లక్షల రూపాయలతో మన బడి నాడు-నేడు పనుల ద్వారా రూపొందుకున్న తరగతి గదులను మంత్రి ప్రారంభించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జీవో నెంబర్ వన్ ను యువత వ్యతిరేకించాలి



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): రాష్ట్రంలో యువత రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తెస్తున్న జీవో నెంబర్ వన్ ను వ్యతిరేకించాలని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు మాజీ మంత్రి చింతకాయల అయ్యన్న పాత్రుడు పిలుపునిచ్చారు. స్థానిక "గవరపాలెం మళ్ళ జగన్నాధం కళ్యాణ మండపంలో మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ ఇంచార్జి పీలా గోవింద సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన తెలుగుదేశం పార్టీ శ్రేణుల సోషల్ మీడియా ట్రైనింగ్ ప్రోగ్రాంలోముఖ్య అతిథిగా అయ్యన్నపాత్రుడు పాల్గొన్నారు.సోషల్ మీడియా వేదికగా వైకాపా నిరంకుశ పాలనపై పోరాడాలని పిలుపునిచ్చారు. జీవో నెంబర్ వన్ వంటి చీకటి, బ్రిటిష్ ప్రభుత్వ జీవో లపై విస్తృత ప్రచారం చేయాలనీ కోరారు.రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు రావాల్సిందే అని అన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మల్ల సురేంద్ర, సబ్బవరపు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి అమర్నాథ్‌కు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన మార్కెట్ కమిటీ సభ్యులు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): వ్యవసాయ మార్కెట్ కమిటీ అనకాపల్లి మార్కెట్ కమిటీ అధ్యక్షులు పలకా యశోదరవి, ఉపాధ్యక్షులు కరక సోమనాయుడు, డైరెక్టర్లు, శుక్రవారం మార్కెట్ యార్డ్ పాలకవర్గ సభ్యుల ఆధ్వర్యంలో తెలుగువారి అతిపెద్ద పండుగైన భోగి, సంక్రాంతి, కనుమ, సందర్భంగా రాష్ట్ర భారీ పరిశ్రమలు ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ ను ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసి పండగ శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి అమరకు బెల్లం దిమ్మలు బహూకరించారు. ఈ కార్యక్రమంలో. రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన భాగం కార్యదర్శి పలకా రవి,యాడ్ డైరెక్టర్లు నీటి పల్లి లక్ష్మి, మర్రిపల్లి శోభ, బొబ్బిలి శ్యామల, ఈగల నూక రత్నం, దాడితులసి ,లక్ష్మి , బొడ్డు అచ్చి రాజు, పిట్ట అప్పలరాజు, తెరపల్లి నాగ సంతోష్ కుమార్, దాడి కుమార్ రాధాకృష్ణ, ఒమ్మి మోదినాయుడు, విజయ్ కుమారి, గుండా రమేష్ గుప్తా, గొంతిన శివ, తదితరులు పాల్గొన్నారు.

## 'వాజీ' రంగోలీ పోటీలలో విజేతలకు బహుమతులు



విజయనగరం, (విశాఖ సమాచారమ్): సనాతన భారతీయ సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణలో వాజీ చానల్ ఎల్లప్పుడూ ముందుగా ఉంటుందని ప్రముఖ సినీ, టీవీ నటి జ్యోతిరాయ్ (గుప్పెడంత మనసు ఫేమ్ జగతి) పేర్కొన్నారు. ఆనంద గజపతి ఆడిటోరియంలో వాజీ ఛానల్ రంగోలీ,హాసీ పోటీల బహుమతి ప్రదానోత్సవం ఉల్లాసంగా ఉత్సాహంగా జరిగింది.వాజీ రంగోలీ పోటీలలో యు.అనిత, కె.టి.కళ్యాణి, టి.సింధూజ మొదటి మూడు బహుమతులను గెలుచుకున్నారు. ఈ సందర్భంగా జ్యోతిరాయ్ మాట్లాడుతూ కళలకు కాణాచి, పుట్టినిల్లుగా ఉన్న విజయనగరం రావడం తనకెంతో ఆనందంగా ఉందని అన్నారు. సంక్రాంతి పండుగ ముందుగానే వచ్చినట్లుందని అన్నారు. మహిళలను ప్రోత్సహిస్తూ, సంస్కృతిని పరిరక్షిస్తూ రంగోలీ వంటి పోటీలను గత 27 ఏళ్లుగా నిర్వహిస్తున్న వాజీ చానల్ ఎంతో ప్రత్యేకతను సంతరించుకుందని అన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన వాజీ ఛానల్ మేనేజింగ్ డైరక్టర్ గణపతినీడి శ్రీనివాసరావు మాట్లాడుతూ నాణ్యమైన ప్రసారాలను అందించడంతో పాటు, తెలుగువారి సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణకు తాము ఎప్పుడూ సహకరిస్తామని అన్నారు. వాజీ చానల్ డైరక్టర్ జి.ఈశ్వర్ కౌశిక్ మాట్లాడుతూ నాణ్యమైన ప్రసారాలను అందించడమే గాక ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా వాజీ చానల్ నిలిచిందని అన్నారు. విజయనగరం మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు భీశెట్టి బాబ్జీ, తెలుగుదేశంపార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భీశెట్టి బాబ్జీ, బిజెపి జిల్లా అధ్యక్షురాలు రెడ్డి పావనిలు మాట్లాడుతూ మహిళలు ఎంతో ఆసక్తిగా ఎదురుచూసే పోటీలలో రంగోలీ ఒకటి అని, ప్రతీ ఏటా ఆ పోటీలను నిర్వహించి ప్రతిభను వెలికి తీసుకురావడమే గాక మహిళలకు విలువైన బహుమతులు అందించడం గొప్ప సాంప్రదాయమని అన్నారు.

## పరవాడలో కొనసాగుతున్న ఇదేమి కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం



పరవాడ, (విశాఖ సమాచారమ్): మండల కేంద్రమైన పరవాడ లో 3 వ రోజు ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి ఆదేశాల మేరకు మండల తెలుగు యువత అధ్యక్షులు పైల చిన అక్కు నాయుడు, పరవాడ టిడిపి అధ్యక్షులు పైల సన్యాసినాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల అభిప్రాయాలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అధిక శాతం వైకాపా ప్రభుత్వంలో పడుతున్న ఇబ్బందులను వారి ముందు వెల్లడించారు. వీటన్నిటికీ స్వస్తి. చెప్పాలంటే మరల తెలుగుదేశం ప్రభుత్వం, చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలని అక్కునాయుడు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తేలు చలపతిరావు, పైల సింహాచలం నాయుడు, పోతల మాధవరావు, పైల నర్సింగరావు, గండి అప్పారావు,. సత్యనారాయణ శ్రీధర్, పైడి,సాయి కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఢిల్లీ హైకోర్టులో కేంద్రానికి ఎదురుదెబ్బ

సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్సెస్ (సీఏపీఎఫ్) సిబ్బంది మొత్తానికి పాత పెన్షన్ స్కీమ్‌ను అమలు చేయాలంటూ కేంద్ర ప్రభుత్వాన్ని ఢిల్లీ హైకోర్టు బుధవారం ఆదేశించింది. ఎనిమిది వారాల్లోగా ఇందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని జస్టిస్ సురేష్ కుమార్ కైట్, జస్టిస్ నీనా బన్సల్ కృష్ణలతో కూడిన ధర్మాసనం తేల్చి చెప్పింది.

ఈ మేరకు జనవరి 1, 2004 ప్రకటనల ఆధారంగా నియమించిన బలగాల విషయమై.. 2003లో ఆర్థిక శాఖ విడుదల చేసిన నోటిఫికేషన్ సహా 2020లోని పెన్షనర్ల సంక్షేమ శాఖ మెమరాండంను రద్దు చేసింది. సీఆర్పీఎఫ్, సశాస్త్ర సీమ బల్, బీఎస్ఎఫ్, సీఐఎస్ఎఫ్, ఐటీబీపీ విభాగాల సిబ్బంది దాఖలు చేసిన 82 పిటిషన్లకు సంబంధించి 58 పేజీల తీర్పును వెలువరించింది.

అసిస్టెంట్ కమాండెంట్స్ గ్రూప్ '%ూ%' పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తూ.. స్పెషల్ సెలక్షన్ బోర్డ్ జూన్ 2002లో జారీ చేసిన ప్రకటనను పిటిషనర్ల తరఫున న్యాయవాది అంకుర్ చిబ్బర్ కోర్టుకు సమర్పించారు. దరఖాస్తుకు చివరి తేదీ జూన్ 30, 2002 కాగా తుది ఫలితాలు జూలై, 2004లో విడుదల చేస్తామని పేర్కొన్నారు.

అక్టోబర్ 2004 నుంచి 2005 వరకు నియామక పత్రాలు జారీ చేసినట్లు న్యాయస్థానానికి వివరించారు. అయితే జనవరి 1, 2004 నుంచి కొత్తగా కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (ఎన్‌పీఎస్) అమలు చేయాలంటూ.. డిసెంబర్ 22, 2003లో నోటిఫికేషన్ వెలువడినట్లు చెప్పారు. అప్పటికే పాత పెన్షన్ పథకంలో సాయుధ బలగాలు కొనసాగుతున్నందున ఈ విధానం వర్తించదని వాదనలు వినిపించారు.

డిసెంబర్ 2003లో ఎన్‌పీఎస్ అమలుకు నోటిఫికేషన్ విడుదల చేయగా.. పిటిషనర్లు 2004-05 మధ్య ఉద్యోగంలో చేరారని కేంద్ర ప్రభుత్వ న్యాయవాది హరీష్ వైద్యనాథన్ శంకర్ కోర్టుకు తెలిపారు. కొత్త నిబంధనలు అమలులోకి వచ్చిన అనంతరమే వారు అపాయింట్ అయినందున పాత పద్ధతికి అర్హులు కాదని వాదించారు.

రాజ్యాంగంలోని ఆర్టికల్ 246 మరియు 2003 డిసెంబర్‌లో కేంద్రం జారీ చేసిన నోటిఫికేషన్లను పరిశీలించిన న్యాయస్థానం.. సాయుధ బలగాల సిబ్బంది ఓపీఎస్‌కు అర్హులని పేర్కొంది. ఈ సందర్భంగా.. దేశ రక్షణలో వారి పాత్రను ప్రశంసించింది. ప్రభుత్వాలు తీసుకునే విధాన పరమైన నిర్ణయాలు వారి ప్రయోజనాలకు ఆటంకం కాకుండా చూడాలని సూచించింది.




## సీతానగరం గూడెం వీధి అగ్ని బాధిత కుటుంబాలకు ప్రభుత్వంచే అత్యవసర సహాయం



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** మానవతా దృక్పథంతో బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి 5,000 రూపాయలు, 50 కేజీల బియ్యం, బట్టలు పంపిణీ చేసి ఆదుకున్న ఎమ్మెల్యే అలజంగి జోగారావు సీతానగరం: పార్వతీపురం నియోజకవర్గ సీతానగరం మండల కేంద్రంలో గల గూడెం వీధిలో పురిల్లల్లో నివాసముంటున్న 7 కుటుంబాలకు చెందిన నివాసాలు గ్యాస్ సిలిండర్ పేలిన ఘటనలో పూర్తిగా దగ్ధం అయిన పరిస్థితులని వెంటనే తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు వెను వెంటనే మండల అధికారులను, ప్రజా ప్రతినిధులును అప్రమత్తం చేసి ఘటనా స్థలానికి పంపించి బాధితులకు అండగా నిలవాలని ఆదేశించడంతో పాటుగా ఎమ్మెల్యే వేరే కార్యక్రమం నుంచి నేరుగా సీతానగరంలో ఘటనా స్థలానికి చేరుకోవడం జరిగింది.అగ్ని ప్రమాద ఘటనలో సర్వస్వం కోల్పోయిన బాధితులను అత్యవసరంగా ఆదుకునే క్రమంలో ఎమ్మెల్యే తన సొంత నిధులను సమకూర్చి ఒక్కో కుటుంభానికి 5,000 రూపాయలు, బట్టలు మరియు 50 కేజీల బియ్యం బస్తాలను కలిపి మొత్తం 7కుటుంబాలకు అందచేసి వారిని ఆదుకోవడం జరిగింది. అలానే పూర్తిగా అగ్నికి ఆహుతి అయి ఇల్లు కోల్పోయిన వారికి వెంటనే కొత్త ఇల్లు మంజూరు చేయడం జరుగుతుంది అని అలానే పాక్షికంగా దెబ్బతిన్న ఇల్లుకు 10 వేళ రూపాయలు ప్రభుత్వం తరుపున అందజేయడం జరుగుతుంది అని ఎమ్మెల్యే బాధితులకు పూర్తి భరోసా ఇచ్చి అండగా నిలవడం జరిగింది. అదే కాకుండా బాధితులకు అత్యవసరం అయిన వంట పాత్రలు, ఇతర సామానులను కూడా సమకూర్చడం జరుగుతుంది అని అలానే ప్రస్తుతం వారందరికీ కూడా తాత్కాలిక ఆశ్రయం కల్పించేందుకు ప్రభుత్వ ఆసుపత్రి నూతన భవనంలో ఆశ్రయం కల్పించడం జరుగుతుంది అని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు జెడ్పీటీసీ మామిడి బాబ్జీ, మండల పార్టీ అధ్యక్షులు బొంగు చిట్టి రాజు, మండల బూత్ కన్వీనర్ బలగ శ్రీరాములు నాయుడు, అర్యవైష్య సంఘం జిల్లా కార్యదర్శి ఏం విశ్వేశ్వర రావు, మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు పోల ఈశ్వర నారాయణ, స్థానిక ఎంపీటీసీ సభ్యులు బురిడీ సూర్యనారాయణ, సురగాల కిరణ్ కుమార్, ఉపసర్పంచ్ కే అరవింద్ కుమార్, వైసీపీ సీనియర్ నాయకులు టి వెంకట అప్పల నాయుడు, ఇతర గ్రామాల ప్రజా ప్రతినిధులు సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి



**గరుగుబిల్లి , (విశాఖ సమాచారమ్):** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల చాలా అనారోగ్య సమస్యలకు దూరంగా ఉండవచ్చని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి( డి ఐ ఒ ) డాక్టర్ టి. జగన్మోహనరావు సూచించారు. ఈ మేరకు ఆయన మండలంలో ఉల్లిబద్ర లో మరియు ఎర్రన్నగుడి జంక్షన్ వద్ద పరిసరాల పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని లేనిచో అవి దోమల కు ఆవాసాలుగా మారి వివిధ రకాల జ్వరాలకు కారణమవుతాయని ఉపయోగంలో లేని రుబ్బురోల్లు , కొబ్బరిటెంకలు , పాడైన ప్లాస్టిక్ వస్తువులు , సీసాలు , టైర్లు మొదలగు వాటిలో నిల్వ నీటిని లేకుండా జాగ్రత్త పడాలని , వాటిని ఇంటి ఆవాసాలలో లేకుండా చూసుకోవాలని తెలిపారు. ప్రతి షాపు వద్ద విదిగా చెత్త బుట్టలు ఉంచాలని , పరిసరాల్లో చెత్త వేయకుండా చూసుకోవాలని షాపు యజమానులకు సూచించారు.అనంతరం వైద్య సిబ్బంది నిర్వహించిన ఫ్రై డే - డ్రై డే ర్యాలీ లో పాల్గొన్నారు. ఎప్పటికప్పుడు ఈ ఆరోగ్య అవగాహన కార్యక్రమాలను చేపట్టాలని ,సంబంధిత శాఖల తో సమన్వయం చేసుకోవాలని డి ఐ ఒ. జగన్మోహన్ వైద్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ . ప్రియాంక , సర్పంచ్ శెట్టి. దివ్యలక్ష్మి గారు , సెక్రటరీ పెదకోటేశ్వరరావు , సూపర్ వైసర్ జయ గౌడ్ ,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## బొత్స సంక్రాంతి శుభాకాంక్షలు



**విజయనగరం:** పిల్లల నుంచి పెద్దల వరకు అందరూ కలిసి చేసుకునే అతి పెద్ద తెలుగు పండగ సంక్రాంతి అని.. ఈ పండగ ప్రతి ఇంటా వెలుగులు నింపాలని కోరుకుంటూ రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ జిల్లా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు సంప్రదాయాలు ఉట్టి పడేలా.. డూడూ బసవన్నల కోలాహలం.. కొత్త చుట్టాల సందడి నడుమ పండగను అందరూ సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. పంట చేతి కొచ్చే తరుణంలో సుఖ సంతోషాలతో మూడు రోజుల పాటు ఆనందంగా గడపాలని కోరుకున్నారు. పాడి పశువులను పూజించి, పితృ దేవతలను సంతృప్తి పరచి, వినోదాలతో బంధు మిత్రులతో కలిసి చేసుకునే పండుగ నాడు ప్రతి సంతోషం నిండాలని.. వెలుగులు నింపాలని వేడుకుంటూ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

## జగన్ పాలనపై జాతీయ బీసీ నేతల ప్రశంసలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖపట్నం బీచ్ రోడ్ లోని జాతీయ బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి కర్రి వేణుమాధవ్ ఎన్టీఆర్ జిల్లా తిరువూరు మున్సిపల్ చైర్ పర్సన్ గట్టం కస్తూరిబాయ్ భర్త వైసిపి ఎస్సి స్టేట్ నాయకులు గట్టం నాగేశ్వరావు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు జరుగుతున్న సామాజిక న్యాయం అంశం మరియు సంక్షేమ పాలనపై ప్రచారం చేయాల్సిన బాధ్యత బడుగు బలహీన వర్గాల పై ఉన్నదని నాగేశ్వరావు గారు వేణుమాధవ్ తో అన్నారు ఈ సందర్భంగా కర్రి వేణుమాధవ్ నాగేశ్వరావును ఘనంగా సన్మానించి భవిష్యత్తులో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు చట్టసభల్లో పెరిగే విధంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం అడుగులు వేస్తుందని నాగేశ్వరావు గారితో వేణుమాధవ్ తెలియజేశారు.

## తెలుగింటి సంక్రాంతి పండుగ..లోగిళ్లలో సీరియల్ తారాగణం




**విజయవాడ:** తెలుగింటి పండుగ సంక్రాంతి. లోగిళ్లలో ఆడపిల్లలు వేసే ముగ్గులు. వాటిపై అందంగా అలంకరించబడిన గొబ్బిళ్లు... హరిదాసుల కీర్తనలు... కుర్రకారును రంజిపజేసే కోడి పందాలు, గాలిపటాలు... ఎన్నో, ఎన్నెన్నో విశిష్టతలు. సంప్రదాయ వైభవానికి ప్రతీకలన్నట్లుగా ప్రతి ఇంటా సంబరాలు జరుగుతుంటాయి. ఆధునికత పేరిట ఆశలు అంతరిక్షంలో ఉన్నా, మనవైన మూలాలను గుర్తుచేసే సంక్రాంతి వస్తుందంటే సంబరాలు పండుగకు ముందుగానే ప్రారంభమైపోతుంటాయి. అచ్చ తెలుగు పల్లెల్లో కనిపించే ఈ పండుగ వైభవాన్ని సిటీజనులకు రుచి చూపడానికి స్టార్ మా ఇప్పుడు సంక్రాంతి ఫెస్టివల్‌ను కండిపాడు, విజయవాడలో నిర్వహించింది. శుక్రవారం ఉదయం విజయవాడలోని బొమ్మదేవర బాబూరావు ఎస్టేట్, బ్యాంకు కాలనీ ఎదురుగా, కంకిపాడు వద్ద నిర్వహించిన ఈ వేడుకలలో త్వరలో స్టార్‌మా లో ప్రసారం కానున్న 'బ్రహ్మముడి' సీరియల్ తారాగణం సందడి చేసింది.విజయవాడ వాసులతో పూర్తిగా మమేకమైన 'బ్రహ్మముడి' తారాగణం, వారితో కలిసి రంగవల్లులు వేశారు. గాలి పటాలను ఎగురవేయడమే కాదు, పండుగకు ముందుగానే సంక్రాంతి లక్ష్మి శోభను నగరానికి తీసుకువచ్చారు.బిగ్‌బాస్, కోయిలమ్మ ఫేమ్ మానస్, దీపిక రంగరాజు ప్రధాన పాత్రలు పోషిస్తున్న ఈ సీరియల్‌లో బిగ్‌బాస్ ఫేమ్ హమీదా కూడా ఓ కీలకపాత్రలో నటిస్తుంది. ఈ సీరియల్ జనవరి24వ తేదీ నుంచి ప్రతి రోజూ 7.30 గంటలకు సోమవారం నుంచి శనివారం వరకూ ప్రసారం కానుంది. ఈ సందర్భంగా వర్ధమాన నటుడు శ్రీకర్ మాట్లాడుతూ సంపన్నులైన దుగ్గిరాల కుటుంబానికి ముగ్గురు వారసులు. పెద్దవాడు రాజ్యవర్థన్. తాను చేసే పని ఏదైనా సరే ఓ స్టేటస్ ఉండటం మాత్రమే కాదు, పర్‌ఫెక్ట్‌గా చేయాలని కోరుకుంటాడు. కానీ అతనికి తాను చేసుకునే అమ్మాయి మంచి ముత్యం లాంటిది కావాలనేది కోరిక. రెండోవాడు రాహుల్. ప్లేబాయ్ . మూడోవాడు కళ్యాణ్. కవితాలోకంలో విహరిస్తుంటాడు. ఈ కుటుంబానికి తన కూతుళ్లను కోడళ్లుగా చేయాలని తలిచే ఓ మధ్యతరగతి తల్లి ప్రయత్నాలు, ఆ క్రమంలో చోటు చేసుకునే సంఘటనల సమాహారం 'బ్రహ్మముడి'. ఉత్కంఠత రేపే కథనం, భావోద్వేగాలను తట్టి లేపే సంభాషణలతో ఈ సీరియల్ త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.

## జార్జి క్లబ్ సిబ్బందికి నూతన వస్త్రాల పంపిణీ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పట్నంలో ప్రసిద్ధి చెందిన జార్జ్ క్లబ్ సిబ్బందికి క్లబ్ జిమ్, టేబుల్ టెన్నిస్ క్రీడాకారులు సంక్రాంతి సందర్భంగా నూతన వస్త్రాలను అందజేశారు. జిమ్ సభ్యులు టిటి క్రీడాకారుడు దాడి బుజ్జి (వైభవ్) ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి దంతులూరి దిలీప్ కుమార్, ప్రముఖ వర్తకులు పెంటకోట సుబ్రహ్మణ్యం చేతుల మీదుగా సిబ్బందికి వస్త్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జార్జి క్లబ్ పాలకవర్గ సభ్యులు ఆళ్ల రామకృష్ణ, చవితినర్సింగరావు, జిమ్ సభ్యులు టిటి క్రీడాకారులు, జార్జ్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు




VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999, Gaajuwaaka : Cell: 70139 78488